PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 139 | 04 శుక్రవారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

## వైఎస్సార్ హయాంలోనే

# 79 శాతం పూర్తి...

- పాత ప్రాజెక్టులపై క్రెడిట్ కొట్టే యత్నం
- ప్రజాధనంతో ప్రభుత్వం పబ్లిసిటీ స్టంట్లు
- కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు



అమరావతి,సెప్టెంబర్3(ప్రజా సీమ) :

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం కొత్తగా పనులేమీ చేపట్టకుండా, కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమవుతోందని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తూ, వాటిని పోలవరం ప్రాజెక్టు జలాలుగా చూపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారం చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. పురుషోత్తపట్నం పంపులు కానీ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ కానీ ప్రస్తుత ప్రభుత్వం నిర్మించినవి కావని ఆయన స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే పోలవరం ఎడమ కాలువకు సంబంధించి 79 శాతం పనులు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో కొత్తగా ఎటువంటి పనులు చేపట్టకుండా, గతంలో పూర్తయిన ప్రాజెక్టుల ద్వారా లబ్ధి పొందాలని ప్రభుత్వం ఆరాటపడుతోందని జగన్ ఆక్షేపించారు. ప్రజాధనంతో ప్రాజెక్టుల వద్ద ప్రచార కార్యక్రమాలు, పబ్లిసిటీ స్టంట్లు నిర్వహించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు.

## సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ.

వెలిగొండతో మార్కాపురం జిల్లాకు కృష్ణా జలాలు, పోలవరం ఎడమ కాల్వ ద్వారా అనకాపల్లికి గోదావరి నీళ్లు తీసుకురావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రులు ధన్యవాదాలు తెలిపారు. కేబినెట్ హాలులోకి వచ్చే సమయంలో ముఖ్యమంత్రికి చప్పట్లతో మంత్రులు స్వాగతం పలికారు.



### విశాఖపట్నం వేదికగా 41వ ఐఏటీఓ

## జాతీయ వార్షిక సదస్సు

- ఈనెల 10 నుండి 12 వరకు సదస్సు నిర్వహణ
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

అమరావతి, సెప్టెంబర్ 3 (ప్రజా సీమ) :



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు, స్థానిక పర్యాటక భాగస్వాములకు జాతీయ స్థాయిలో విస్తృత అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ...మిగతా 2 లో...

### మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో

## అక్షర ఆంధ్ర కు అద్భుత ఫలితాలు

- రెండేళ్లలో అక్షరాస్యత 72.6 శాతం నుంచి 82.1 శాతానికి పెరుగుదల
- 25 లక్షల మందికి అక్షర జ్ఞానం అందించడం అభినందనీయం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



అమరావతి, సెప్టెంబర్ 3 (ప్రజా సీమ) :

రాష్ట్రంలో ప్రతి పౌరుడికి అక్షర జ్ఞానం అందిం చాలనే సంకల్పంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయక త్వంలో చేపట్టిన అక్షర ఆంధ్ర కార్యక్రమం అద్భుత ఫలి తాలను సాధిస్తోందని, ప్రతి ఇంటా అక్షరం, ప్రతి చేతిలో జ్ఞానం ప్రతి పౌరుడి జీవితంలో వెలుగు అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ సంకల్పమని మంత్రి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ...మిగతా 2 లో...

## చట్టబద్ధతోనే దత్తత ప్రక్రియ

- అక్రమ దత్తతకు వీలులేదు
- రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పు

హైదరాబాద్,సెప్టెంబర్3(ప్రజా సీమ) :



రాష్ట్రంలో బాలల సంరక్షణ కేంద్రాలు, సంక్షేమం, పునరావాసానికి సంబంధించిన వ్యవస్థల పనితీరుకు సంబంధించిన వివరాలపై హైకోర్టు బుధవారం ఆరా తీసింది. అక్రమ దత్తతకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా చట్టబద్ధ దత్తత ప్రక్రియ తప్పనిసరని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. 2 మాసాల నుంచి మూడేళ్ల వయసున్న చిన్నారులు అక్రమ దత్తతకు గురైనట్లుగా ఆరోపణ లతోపాటు నమోదైన ఎఫ్ఐఆర్‌లలో అసలైన తల్లిదం డ్రులను గుర్తించడంలో పోలీసుల వైఫల్యాన్ని న్యాయ స్థానం ప్రశ్నించింది. ఈ మేరకు డీఎన్ఏ శాంపిల్స్ సేకరణ వంటి శాస్త్రీయ పద్ధతు లను అనుసరించాలంటూ హోంశాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబం ధించి పూర్తి వివరాలతో వారంలోగా నివేదికను దాఖలు చేయాలని ఆదేశించింది.



### కొండూరు కిడ్నీ బాధితుల జీవితాల్లో

# కొత్త ఆశలు నింపిన పవన్



- ఎ.కొండూరుకు జేజేఎం-అమరజీవి జలధారలు
- ఉద్దానం తరహా సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు
- గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ప్రాజెక్టుకు ప్రాణం పోసిన ఉప ముఖ్యమంత్రి
- 26 నెలల కాలంలో రూ. 49.94 కోట్ల పనులు పూర్తి
- 38 ఆవాసాల పరిధిలో 130 కిలోమీటర్ల పైప్‌లైన్
- ఇంటింటికీ కుళాయిలతో దాదాపు 75,000 మందికి స్వచ్ఛమైన తాగునీరు

### ప్రపంచ స్థాయి

## స్పోర్ట్స్ హబ్‌గా చెన్నై

- మోటార్‌స్పోర్ట్స్ సిటీ"ని ఏర్పాటు
- చెన్నై నగరం వేదికగా ఒలింపిక్స్
- సీఎం విజయ్ సంచలన ప్రకటన



చెన్నై,సెప్టెంబర్ 3(ప్రజా సీమ) ::

క్రీడారంగాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్తూ తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. చెన్నై నగరాన్ని ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. శాసనసభ సాక్షిగా గురువారం ఆయన చేసిన భారీ ప్రకటనలు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాభిమానులను, యువతను ఉత్సాహపరిచాయి. రాజధాని చెన్నైలో అంతర్జాతీయ స్థాయి వసతులతో కూడిన "తమిళనాడు ఒలింపిక్ సిటీ"తో పాటు, మోటార్ డ్రాలు అందుబాటులోకి రానున్నాయి. హై-పెర్ఫార్మెన్స్ ట్రైనింగ్ సెంటర్లు, స్పోర్ట్స్ సైన్స్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్లను ఇక్కడ నెలకొల్పుతారు. అంతేకాకుండా, దేశ విదేశాల నుంచి వచ్చే అథ్లెట్లు, కోచ్‌ల కోసం పక్కా వసతి సదుపాయాలు కల్పిస్తారు. మన క్రీడాకారులు ఒలింపిక్స్ తో పాటు అంతర్జాతీయ వేదికలపై పసిడి పతకాలతో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును డిజైన్ చేస్తున్నారు. కార్ల రేసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం విజయ్, ఫార్ములా-1 నుంచి ఫార్ములా-4 వరకు అన్ని రకాల రేసులను నిర్వహించేందుకు వీలుగా.. ప్రత్యేకంగా ఒక మోటార్‌స్పోర్ట్స్ సిటీని నిర్మిస్తామని ప్రకటించారు. స్థానిక యువతలోని డ్రైవింగ్, రేసింగ్ ప్రతిభను వెలికితీసి, వారికి అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్లుగా ఎదిగేందుకు శిక్షణ ఇస్తామన్నారు.

## కేబినేట్ లో బీసీ వర్గానికి ప్రాధాన్యత..

- సురేఖ, చిన్నారెడ్డి స్థానంలో కొత్త వారికి చాన్స్
- ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గా గద్వాల విజయ లక్ష్మి
- రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద
- కుడా ఛైర్ పర్సన్ గా గుండు సుధారాణికి చాన్స్
- బీసీ వర్గానికి చెందిన మహిళలకు అవకాశం

హైదరాబాద్,సెప్టెంబర్3(ప్రజా సీమ) ::

రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు చేసింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి. చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద నియమితులయ్యారు.



# ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా చెన్నై

మొదటిపేజీ తరువాయి

మోటార్ రేసింగ్ ట్రాక్‌ల ఏర్పాటు వల్ల కేవలం క్రీడలే కాకుండా పర్యాటక రంగం, ప్రత్యేక వాహనాల తయారీ పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత వేగంగా పరుగులు తీస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ కూడా దేశంలోకి మోటార్‌స్పోర్ట్స్‌ను, ముఖ్యంగా ఫార్ములా-1 ప్రదర్శనలను తిరిగి తీసుకురావడానికి కసరత్తు ప్రారంభించింది. 2028 నాటికి భారత్‌లో ఎఫ్-1 రేసింగ్‌ను మళ్లీ పునరుద్ధరించడమే లక్ష్యంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వం ముందుస్తుగా స్పందించి మోటార్‌స్పోర్ట్స్ సిటీని ప్రకటించడం, చెన్నైని ప్రపంచ రేసింగ్ మ్యాప్‌లో నిలబెట్టే దిశగా ఒక మాస్టర్ స్ట్రోక్‌గా భావించవచ్చు.

# చట్టబద్ధతోనే దత్తత ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి

2023లో దత్తత తీసుకున్న ఓ చిన్నారిని పోలీసులు స్వాధీనం చేసుకుని స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించడాన్ని సవాల్ చేస్తూ నల్గొండ జిల్లా సూరారం మండలానికి చెందిన ఎం.వెంకన్న దంపతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి రూల్స్?కు విరుద్ధంగా జరిగిన దత్తతను అనుమతించలేమంటూ పిటిషన్‌ను కొట్టివేయడంతో వెంకన్న అప్పీల్ చేశారు. ఈ పిటిషన్?పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్?తో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రుతి ఓజా, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేందిర బోయిలు వర్చువల్?గా హాజరై సమాధానాలిచ్చారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి నివేదిక సమర్పించేందుకు సీనియర్ న్యాయవాది బి.మయూర్‌రెడ్డిని అమికస్ క్యూరీగా హైకోర్టు నియమిస్తూ విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం ప్రశ్నలకు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రుతి ఓజా సమాధానమిస్తూ అనాథలను గుర్తించి సాయం అందిస్తున్నామని తెలిపారు. అన్ని జిల్లాల్లో సీడబ్ల్యూసీ కమిటీలను 2 నెలల్లో పూర్తిచేస్తామని కోర్టుకు విన్నవించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 291 బాలల సంక్షేమ గృహాలుండగా, అందులో ప్రైవేటు ఆధ్వర్యంలో 231, ప్రభుత్వ ఆధ్వర్యంలో 60 నడుస్తున్నాయన్నారు. నేరాలకు పాల్పడిన, శిక్ష పడిన బాలల కోసం ప్రత్యేకంగా 35 సంరక్షణ కేంద్రాలున్నాయని శృతి ఓజా కోర్టుకు తెలిపారు. ఆరేళ్లలోపు పిల్లల కోసం ప్రత్యేక దత్తత కేంద్రాలు 17 ఉన్నాయని శృతిఓజా వివరించారు. అనాథలుగా, ఎవరైనా అప్పగించడం ద్వారా దొరికిన చిన్నారులను సీడబ్ల్యూసీ ముందు హాజరుపరచి, ప్రత్యేక దత్తత కేంద్రాల్లో ఉంచుతామన్నారు. నిబంధనల ప్రకారం సామాజిక దర్యాప్తు జరిపించి దత్తతకు అర్హులైనవారి వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తామని ఆమె న్యాయస్థానానికి వివరించారు.

# కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ

## -13 వార్డుల్లో 17 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు నోటీసులు

## -మంథని మున్సిపాలిటీ కమిషనర్ ఎన్ మనోహర్

(ప్రజా సీమ) ::

మంథని పురపాలక సంఘం పరిధిలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతోందని మంథని మున్సిపాలిటీ కమిషనర్ ఎన్ మనోహర్ తెలిపారు. ఇందులో భాగంగా మంథని మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డుల్లో ఉన్న 17 పోలింగ్ కేంద్రాల ఓటర్ల జాబితాలో సవరణలు అవసరమైన ఓటర్లకు బూత్ లెవెల్ అధికారులు నోటీసులు అందజేశారన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో తయా రు చేసిన ఓటర్ల జాబితాలో కొన్ని వివరాలు పొంతన లేకపోవడం, తప్పుగా నమోదై ఉండే అవకాశం ఉన్నందున, తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను కొనసాగించేందుకు సంబంధిత ఓటర్లు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని ఆయన సూచించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన మేరకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ తదితర అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో మున్సిపల్ కార్యాలయంలో వారికి నిర్దేశించిన తేదీలలో హాజరు కావాలని కోరారు. నిర్దేశించిన తేదీన హాజరు కాలేని వారు సెప్టెంబర్ 20వ తేదీ లోపు తమకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారిని సంప్రదించి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలు సక్రమంగా ఉండేలా సంబంధిత ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా నిరోధిస్తాం

మొదటిపేజీ తరువాయి

కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఉందని నేను అనుకోవడం లేదు" అని రూబియో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. అయితే, ప్రపంచంలోని చాలా దేశాలు తమ విదేశాంగ విధానాలను స్వతంత్రంగా రూపొందించుకుంటాయని, ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతాయని ఆయన అంగీకరించారు. అవసరమైనప్పుడు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాము కూడా చర్చలు జరిపినట్లు ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన హెచ్చరికను రూబియో పునరుద్ఘాటించారు. "అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సాయం చేయకూడదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి, అణ్వాయుధాన్ని నిర్మించడానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను ఇరాన్‌కు కల్పించకూడదు. ఒకవేళ ఏవైనా దేశాలు అలా చేస్తే, వాటిపై కూడా మేము ఆంక్షలు విధించాల్సి వస్తుంది" అని రూబియో హెచ్చరించారు. ట్రంప్ యంత్రాంగం ప్రధాన లక్ష్యం ఇరాన్‌ను అణ్వాయుధ శక్తిగా మారకుండా నిరోధించడమేనని రూబియో స్పష్టం చేశారు. "అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంత కాలం ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారేందుకు ఎప్పటికీ అనుమతించం" అని ఆయన అన్నారు. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాథమికంగా ఆర్థిక ఆంక్షలను ఉపయోగిస్తామని, అయితే అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన తెలిపారు. ఇరాన్ తన ఆర్థిక వనరులను దేశ ప్రజల సంక్షేమానికి కాకుండా ఉగ్రవాదం, అణ్వాయుధాల కోసమే ఖర్చు చేస్తోందని రూబియో ఆరోపించారు. గత ఆరు నెలలుగా పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవలి వారాల్లో ఇరు దేశాల మధ్య ఘర్షణలు పెరిగాయి. ఇరాన్ లక్ష్యాలపై రాత్రికి రాత్రే భారీ దాడులు చేశామని, అవసరమైతే మరోసారి దాడికి సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. మరోవైపు, ఇరాన్ కూడా వెనక్కి తగ్గడం లేదు. తమ దేశం యుద్ధరంగంలో, దౌత్యపరంగా, ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కోవడంలో కొత్త వ్యూహాన్ని అవలంబించిందని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మొహసెన్ రెజాయీ హెచ్చరించారు. తమ కొత్త వ్యూహం అమెరికా పునాదులను కదిలిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

# కొండూరు కిడ్నీ బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు నింపిన పవన్

మొదటిపేజీ తరువాయి

మంగళగిరి, సెప్టెంబర్ 3 (ఆర్ఎన్ఎ): మూత్రపిండాల వ్యాధి (క్రానిక్ కిడ్నీ డిసీజ్) బారినపడిన ప్రజలతో మరో ఉద్దానాన్ని తలపించే ప్రాంతం ఎన్టీఆర్ జిల్లా, ఎ.కొండూరు మండలం. ఈ మండల పరిధిలో మొత్తం 21 గ్రామ పంచాయతీలు, 38 ఆవాసాలు ఉండగా, దాదాపు అన్ని గ్రామాలు దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. అందులో గిరిజనులు మాత్రమే నివసించే 15 తండాలున్నాయి. తాగేందుకు గుక్కెడు నీరు దొరక్క, ప్రమాదమని తెలిసినా కలుషిత జలాలతో గొంతు తడుపుకునే పరిస్థితి నెలకొంది. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ సమస్య పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎ.కొండూరుకు రక్షిత తాగునీటి సౌకర్యం కల్పించడం ద్వారా ఆ ప్రాంత ప్రజలను కిడ్నీ వ్యాధి బారి నుంచి కాపాడాలని సంకల్పించారు. అధికారం చేపట్టిన 26 నెలల్లోనే తన పరిధిలోని గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ ద్వారా జల్ జీవన్ మిషన్ అమరజీవి జలధారల నిధులతో ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టును పూర్తి చేశారు. రూ. 49.94 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు 100 శాతం పనులు పూర్తి చేసుకుని ఆ ప్రాంత ప్రజల నీటి కష్టాలను తీర్చింది.

### గత ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ కూడా మొదలుపెట్టలేదు

ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టును కూడా గత ప్రభుత్వం ఆర్భాటం చేసి, కనీసం టెండర్ ప్రక్రియను కూడా మొదలుపెట్టలేదు. ఒక్క పనీ ప్రారంభించలేదు. జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన ప్రాజెక్టు కావడం, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 2024 మార్చి నాటికి గడువు కూడా ముగియడంతో ఈ ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకున్నాయి. అయితే ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పనులను ముందుకు తీసుకెళ్లారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను మరో నాలుగేళ్లు పొడిగించగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా కూడా తక్షణమే విడుదల చేసి, పనులను యుద్ధప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లింది. కిడ్నీ వ్యాధితో ప్రజలు పడుతున్న అవస్థలను చూసి చలించిన ఉప ముఖ్యమంత్రి, నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయించారు. ఇబ్రహింపట్నం ఎన్టీపీసీ కాలువ నుంచి కృష్ణా జలాలను స్వీకరించి, అక్కడే శుద్ధి చేసి, 130 కిలోమీటర్ల పైప్‌లైన్, 12 ఓవర్‌హెడ్ ట్యాంకుల సహకారంతో దాదాపు 75,000 మందికి ఒక్కొక్కరికి రోజుకు 55 లీటర్ల చొప్పున స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారు. ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన పవన్ కళ్యాణ్ గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, అటవీ, పర్యావరణ, రైల్వే శాఖలతో పాటు నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, పైప్‌లైన్ నిర్మాణానికి అత్యంత త్వరితగతిన అనుమతులు లభించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లారు.

## విశాఖపట్నం వేదికగా 41వ ఐఏటీఓ

# జాతీయ వార్షిక సదస్సు

మొదటిపేజీ తరువాయి

వెలగపూడి సచివాలయంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో ఈ నెల 10 నుండి 12 వరకు జరగనున్న 41వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ జాతీయ వార్షిక సదస్సు విశేషాలను వివరించారు. దేశవ్యాప్తంగా ప్రముఖ పర్యాటక ప్రతినిధులు, టూర్ ఆపరేటర్లు, హోటల్ నిర్వాహకులు, విధాన నిర్ణేతలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వడం రాష్ట్ర పర్యాటక రంగానికి దక్కిన గొప్ప అవకాశమని మంత్రి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 2,068 కి పైగా సభ్యులతో ఇన్-బౌండ్ టూరిజంలో అగ్రగామిగా ఉన్న ఐఏటీఓ, ఏపీ పర్యాటక భాగస్వాముల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టూర్ ఆపరేటర్లు, హోటళ్ళు, పర్యాటక భాగస్వాములు ఐఏటీఓ సభ్యత్వం పొందేందుకు చెల్లించాల్సిన రూ. 10,000 (+ జిఎస్టీ) వన్-టైమ్ అడ్మిషన్ ఫీజును పూర్తిగా రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ రాయితీ 2026 డిసెంబర్ 31 వరకు అందజేసే దరఖాస్తులకు వర్తిస్తుందని వివరించారు. సాధారణంగా ఐఏటీఓ సభ్యులకు రూ. 6,000, సభ్యులు కానివారికి రూ. 8,500 ఉండే సదస్సు రిజిస్ట్రేషన్ ఫీజును ఏపీ ప్రతినిధులకు కేవలం రూ. 3,000 కే నిర్ణయించామన్నారు. అర్హులైన స్థానిక పర్యాటక ప్రతినిధులు ఎటువంటి ప్రాథమిక ప్రవేశ రుసుము చెల్లించకుండా ఐఏటీఓ అధికారిక పోర్టల్ https://iato.in/Register/formద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ సదస్సుకు దేశ నలుమూలల నుండి 1,000 మందికి పైగా ప్రముఖ ఇన్-బౌండ్ టూర్ ఆపరేటర్లు, డొమెస్టిక్ ట్రావెల్ కంపెనీలు, డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ కంపెనీలు, హోటల్ రంగ ప్రతినిధులు, విమానయాన సంస్థల ప్రతినిధులు హాజరుకానున్నారని దీనివల్ల ఏపీలోని హోటళ్ళు, రిసార్టులు, పర్యాటక ప్రాంతాలను జాతీయ స్థాయిలో ఉచితంగా ప్రచారం చేసుకోవడంతో పాటు, దేశంలోని అగ్రగామి టూర్ ఆపరేటర్లతో నేరుగా వ్యాపార సంబంధాలు నెలకొల్పుకునే అవకాశం లభిస్తుందని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలోని హోటళ్ళు, రిసార్టుల యాజమాన్యాలు, టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఏజెన్సీలు, హోమ్‌స్టే నిర్వాహకులు, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు, టూరిస్ట్ గైడ్లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలందరూ ఈ అపూర్వ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఐఏటీఓ సభ్యత్వం పొందడంతో పాటు సదస్సులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర సహకారంతో ఏపీని దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు.

# కేబినేట్ లో బీసీ వర్గానికి ప్రాధాన్యత..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ కాంగ్రెస్‌లో క్రమశిక్షణకు సంబంధించిన వివాదం నడుస్తున్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘా రెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా చిన్నారెడ్డి కూడా విమర్శల పాలయ్యారు. కొండా సురేఖ తన పైన చర్యల సమయంలో బీసీ కార్డు తెర మీదకు తెచ్చారు. దీంతో.. చిన్నారెడ్డి పైనా చర్యలు వెంటనే తీసుకున్నారు. ఇదే సమయంలో బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ వీరి స్థానం లో కొత్త నియామకాలు చేపట్టారు. చిన్నారెడ్డి స్థానంలో సీనియర్ నేత కేకే కుమార్తె గద్వాల విజయ లక్ష్మికి ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సురేఖ ను బర్తరఫ్ చేయటం తో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) ఛైర్ పర్సన్ గా నియమించారు. ఇక.. సురేఖ స్థానంలో కేబినెట్ లోకి బీసీ వర్గానికి చెందిన మహిళకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ స్థానంలో కొత్త మంత్రి గా ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తి గా మారింది. ఇక.. ఢిల్లీ కేంద్రంగా జరిగిన చర్చల్లో వీరిద్దరి పైనా చర్యలు తీసుకోవాలని రేవంత్ పట్టు బట్టినట్లు తెలుస్తోంది. ఫలితంగా హైకమాండ్ ఆమోదంతో వేటు వేసారు.

# మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో అక్షర ఆంధ్ర కు అద్భుత ఫలితాలు

మొదటిపేజీ తరువాయి

ఒక రాష్ట్ర అభివృద్ధికి భవనాలు, మౌలిక వసతులు మాత్రమే కొలమానం కాదని, సామాన్య పౌరుడి చేతిలో ఉన్న అక్షరమే నిజమైన అభివృద్ధికి కొలమానమని అన్నారు. గత రెండేళ్లలో రాష్ట్ర అక్షరాస్యత రేటు 72.6 శాతం నుంచి 82.1 శాతానికి పెరగడం, జాతీయ సగటు 80.9 శాతాన్ని అధిగమించడం రాష్ట్ర విద్యా రంగంలో సాధించిన గణనీయమైన పురోగతికి నిదర్శనమని పేర్కొన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా 11 ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసి, కేవలం రెండేళ్లలోనే 25 లక్షల మందికి అక్షర జ్ఞానం అందించడం అభినందనీయమన్నారు. విద్యా రంగంలో ప్రచారానికి కాకుండా క్షేత్రస్థాయిలో ఫలితాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పాఠశాల విద్యలో కూడా అనేక సానుకూల మార్పులు చోటుచేసుకున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు 98.97 శాతానికి, విద్యార్థుల హాజరు 85.41 శాతానికి పెరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి వరుసగా మూడు రోజులు పాఠశాలకు గైర్హాజరైతే ఉపాధ్యాయులు తల్లిదండ్రులను సంప్రదించి కౌన్సెలింగ్ ఇచ్చే విధానం విద్యార్థుల డ్రాప్ అవుట్‌ను తగ్గించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యారంగంలో విస్తృతంగా వినియోగిస్తూ 'ఏ1 ద్వారా ఉపాధ్యాయులకు కృత్రిమ మేధపై శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. ఆటిజం ఉన్న పిల్లల కోసం రాష్ట్రవ్యాప్తంగా 125 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా సమ్మిళిత విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారని మంత్రి తెలిపారు. 2027 మార్చి నాటికి మరో 25 లక్షల మందిని, సెప్టెంబర్ 2027 నాటికి మరో 27 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం ద్వారా మొత్తం 52 లక్షల మందికి అక్షర జ్ఞానం అందించాలనే లక్ష్యం ఎంతో గొప్పదని అన్నారు. సెప్టెంబర్ 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 100 శాతం సంపూర్ణ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఇలా సమాజంలోని అన్ని వర్గాలను భాగస్వాములను చేస్తూ సాగుతున్న ఈ అక్షర ఆంధ్ర అక్షర యజ్ఞం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# మంథని శివారులో గుడుంబా డంప్ పై మంథని పోలీసుల మెరుపు దాడులు

## సుమారుగా 2 వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

(ప్రజా సీమ) :



మంథని పట్టణ శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో పెద్ద మొత్తంలో అక్రమంగా తయారు చేసిన గుడుంబా, గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకం నిల్వ చేసినట్లు నమ్మదగిన సమాచారం అందడంతో మంథని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బుద్దె స్వామి ఆధ్వర్యంలో మంథని పోలీసులు గురువారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో ప్లాస్టిక్ క్యాన్లు, డ్రమ్ముల్లో నిల్వ చేసిన సుమారు 2 వేల లీటర్ల బెల్లం పానకం నుగుర్తించారు. అక్రమ మద్యం మార్కెట్‌లోకి వెళ్లకుండా, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనల ప్రకారం పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ ఘటనపై పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. గుడుంబాను డంప్ చేసిన, అక్రమంగా తయారు చేసి నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. అక్రమ గుడుంబా తయారీ, నిల్వ, రవాణా,విక్రయానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ స్వామి తెలిపారు. అక్రమంగా తయారు చేసే గుడుంబాను ఎట్టి పరిస్థితుల్లోనూ సేవించవద్దని పోలీసులు సూచించారు. ఇది ఆరోగ్యానికి తీవ్ర హానికరమై, కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టానికి కూడా దారితీసే ప్రమాదం ఉందన్నారు. మంథని సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా తయారీ, నిల్వ లేదా విక్రయానికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా

# సంపాదకీయం

## కూతురి రాజకీయ భవితవ్యం కోసమే!

నేడు రాష్ట్ర రాజకీయాలు కొండా ఫ్యామిలీ చుట్టూ తిరుగుతున్నాయి. ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో.. అధిష్టానం ఎటువైపుగా అడుగులు వేస్తుందో అని ఉత్కంటగా ఎదురు చూస్తున్నారు. కానీ కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొండా సురేఖ రాజీనామా వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. కొండా సురేఖ మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలని, లేదంటే పార్టీ నుండి బర్తరఫ్ చేస్తామని పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేయటంతో కొండా కపుల్ రాజకీయ భవితవ్యం గందరగోళంలో పడింది. కూతురు చేసిన వ్యాఖ్యలు కొండా సురేఖ రాజకీయ జీవితాన్ని మార్చేస్తుంది అన్న చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది. చాలా కాలంగా కొండా కపుల్ తమ కుమార్తె పొలిటికల్ ఎంట్రీ కోసం ప్రయత్నం చేస్తున్నారు. గతంలోనూ బీఆర్ఎస్ లో ఉన్న సమయంలో కూడా కొండా సుస్మితకు టికెట్ కావాలని అధిష్టానం మీద ఒత్తిడి తెచ్చారు. కొండా సుస్మిత తన తల్లిదండ్రుల రాజకీయ వారసత్వాన్ని కొనసాగించాలనే ఆలోచనతో పరకాల నియోజకవర్గంపై గంపెడు ఆశలు పెట్టుకుంది. అయితే ఇటీవల సీఎం రేవంత్ పరకాలలో మళ్ళీ టికెట్ రేవూరి ప్రకాష్ రెడ్డికే అని ప్రకటన చేయటంతో సుస్మిత ఆశలమీద నీళ్ళు చల్లినట్టు అయ్యింది. దీంతో పొలిటికల్ ఫ్యూచర్ పైన ఆందోళనలో ఉన్న కొండా సుస్మిత సీఎం రేవంత్ రెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. సీఎంపై సుస్మిత చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర అలజడి సృష్టించాయి. దీనితో కొండా సురేఖపై షోకాజ్ నోటీసు, పదవి నుంచి తొలగించాలనే డిమాండ్‌లు వచ్చాయి. అయితే కొండా దంపతులు తమ కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తాము బాధ్యులు కాదని, ఆమె స్వతంత్ర వ్యక్తి అని స్పష్టం చేశారు. వారు కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కానీ కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించలేదు. ఒకవేళ అదే చేస్తే కూతురికి రాజకీయంగా అనవసరపు ఇబ్బంది వస్తుందని, కూతురి కోసం పోరాటమే చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తల్లిదండ్రులు తమ బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం తమ పదవి, పార్టీలోని స్థానం, దశాబ్దాలుగా నిర్మించుకున్న రాజకీయ జీవితాన్ని రిస్క్ చేయటం మామూలు విషయం కాదు. కానీ కొండా దంపతులు ఈ రిస్క్ చేశారు. ఏదేమైనా ఎదో ఒక రచ్చతో నిత్యం ప్రజల మధ్యన హాట్ టాపిక్ గా నిలుస్తూ కొత్త రకం ప్రచారానికి తెర తీస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఊపందుకుంటున్నాయి. మంత్రివర్గం నుండి కొండా సురేఖకు ఉద్వాసన పలుకుతున్న క్రమంలో కొండా దంపతుల రాజకీయ భవితవ్యంపైన చర్చ జరుగుతోంది. మొదట నుండి వివాదాస్పదులే అయినప్పటికీ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బలమైన కేడర్, వరంగల్ లో బలమైన పట్టు, ఉన్న మంత్రి కొండా సురేఖ, కొండా మురళీ దంపతులు నూతన రాజకీయ శక్తిగా ఆవిర్భవించేందుకు సమాయత్తమవుతున్నారనే వార్తలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నాయి. బీసీ వర్గాల హక్కులు, ఆత్మగౌరవమే ప్రధాన అజెండాగా వారు ఈ నిర్ణయం తీసుకోబోతున్నారని వారి అనుచరులు, శ్రేయోభిలాషులు చెబుతున్నారు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ సామాజిక వర్గాల ఆత్మగౌరవ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా వారు వ్యూహ రచన చేస్తున్నారని సమాచారం. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, పుష్కలమైన ప్రజా మద్దతు, అంగబలం, ఆర్థిక బలం తమకు అనుకూలంగా ఉన్నాయని కొండా దంపతులు భావిస్తున్నారు.ప్రస్తుతం బీసీ మేధావులు, శ్రేయోభిలాషులు, మద్దతుదారులతో విస్తృత స్థాయిలో సమాలోచనలు కొనసాగుతున్నాయి. కొండా దంపతుల నిర్ణయం బీసీల ఏకీకరణకు ఇది మంచి అవకాశం అని వారి మద్దతుదారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో మెజారిటీ జనాభా ఉన్న బీసీ వర్గాలను ఒకే వేదికపైకి తెచ్చి, వారికి తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పించేందుకు ఈ చర్య దోహదపడుతుందని అంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలలో టికెట్లు దక్కక నిరాశలో ఉన్న సమర్థులైన నాయకులకు అవకాశం కల్పించి, వారిని గెలిపించుకునే వ్యూహంతో ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం. కోదండరామ్, కవిత, తీన్మార్ మల్లన్న వంటి నాయకులు స్వంత వేదికల ద్వారా గుర్తింపు పొందినట్లే, దశాబ్దాలుగా ప్రజాదరణ ఉన్న తాము కూడా స్వతంత్రంగా ముందుకు రావాలనే ఆలోచన కొండా దంపతుల్లో ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. ప్రకటన అనంతరం నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరి కొండా దంపతులు కొత్త రాజకీయ పార్టీ పెడితే వారి వెంట నడిచేవారు ఎందరు? వారు ఈ ప్రయత్నంలో సక్సెస్ అవుతారా అన్న చర్చ కూడా సాగుతుంది. అయితే, దీనిపై కొండా కుటుంబం నుండి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు.

# రేషన్ కోసం... రెండు కిలోమీటర్లు వెళ్లాల్సిందే..!





**-కొత్త కాలనీవాసుల అవస్థలు**

**-500 కార్డులు ఉన్నా డిపో ఏర్పాటుపై అధికారుల నిర్లక్ష్యం**

**కాకినాడ జిల్లా(ప్రజా సీమ**

గొల్లప్రోలురేషన్ సరుకుల కోసం కొత్త కాలనీవాసులు ప్రతినెలా అవస్థలు పడుతున్నారు. గొల్లప్రోలు పట్టణ శివారులోని కొత్త కాలనీలో రేషన్ డిపో లేకపోవడంతో బైపాస్ రోడ్డు దాటి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని రేషన్ దుకాణానికి వెళ్లాల్సి వస్తోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా మహిళలు,వృద్ధులు రేషన్ కోసం దూరం నడిచి వెళ్లడం ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు.కొత్త కాలనీలో సుమారు 450 నుండి 500 వరకు రేషన్ కార్డులు ఉన్నాయని ఇంత పెద్ద సంఖ్యలో కార్డుదారులు ఉన్నప్పటికీ తమ ప్రాంతంలో రేషన్ డిపో ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని స్థానికులు పేర్కొన్నారు.ప్రతి నెలా రేషన్ సరుకుల కోసం బైపాస్ రోడ్డు దాటి వెళ్లాల్సి రావడంతో సమయం,డబ్బు వృథా అవుతున్నాయని తెలిపారు.వర్షాలు, ఎండల సమయంలో ఇబ్బందులు మరింత తీవ్రంగా ఉంటున్నాయని చెప్పారు.తమ కాలనీలో చౌకధరల దుకాణం ఏర్పాటు చేయాలని గతంలో సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త కాలనీలో రేషన్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కొత్త కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో ంచుకుని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జోక్యం చేసుకుని తమ ప్రాంతంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.450 మంది వరకు కార్డుదారులు ఉన్న ప్రాంతంలో రేషన్ డిపో ఏర్పాటు చేస్తే వృద్ధులు మహిళలు కూలీలు ఇబ్బందులు పడకుండా ఉంటారని పేర్కొంటున్నారు.

**రేషన్ బియ్యం కొనుగోళ్లుకు తెర లేపిన డీలర్లు**

చాలామంది కార్డుదారులు రేషన్ కోసం రెండు కిలోమీటర్ల దూరం వెళ్లలేకపోతుండడంతో ఇదే అదునుగా భావించిన కొంతమంది రేషన్ డీలర్లు బియ్యం కొనుగోళ్లుకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. బియ్యం కాటాను,ఈ ఈ పోస్ యంత్రాన్ని కార్డుదారుల వద్దకు తీసుకుని వెళ్లి బియ్యం ఖరీదు చేస్తున్నట్లు తెలుస్తుంది. కేజీ 17 నుండి 18 రూపాయల వరకు కొనుగోలు చేస్తూ పిఠాపురం మండలం బి.ప్రత్తిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన రేషన్ బియ్యం కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది.అలాగే గొల్లప్రోలు పట్టణ పరిధిలో పలువురు డీలర్లు రేషన్ బియ్యం కొనుగోళ్లు ద్వారా నెలకు రూ. 50 వేలుకు పైగా సంపాదిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ఇంటింటికి తెలుగుదేశంతో పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం





**- ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధినాయకత్వం ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి పాలన రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజలతో మమేకమై కష్టసుఖాలను తెలుసుకునేందుకు 45 రోజులపాటు ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.గురువారం 42వ రోజు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మదనపల్లి పట్టణ మున్సిపల్ పరిధిలోని 28,29,30 వార్డులలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పర్యటించారు.ప్రతి వార్డు లో మంగళహారతులతో, జయజయద్వానాలతో స్థానిక ప్రజలు తెలుగుదేశం శ్రేణులు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు.వార్డులలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కరపత్రాలు ద్వారా ప్రజలకు అందిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు పరిష్కరించాల్సిందిగా ఆదేశిస్తూ 3 వార్డుల పర్యటన కొనసాగించారు.30వ వార్డు తెదేపా ఇంచార్జ్ దుబ్బిగాళ్ల భాస్కర్,28 వార్డ్ ఇంచార్జ్ గౌస్ అజామ్,తెదేపా నేతలు నౌషాద్,27వ వార్డు ఇన్చార్జ్ కరిముల్లా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం శ్రేణులు ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధికి నోచుకోని మదనపల్లి పట్టణంలో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణంతో అభివృద్ధిని పరుగులు పెట్టించామని,ఎన్నో ఏళ్లుగా ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న సిటిఎం రోడ్డులో రోడ్డు విస్తరణ పనులను రెండు కోట్ల రూపాయలతో చేపట్టి తీవ్రమైన ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం తీసుకొస్తున్నామని, కదిరి రోడ్డులో డ్రైనేజీలు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న ప్రజల అభ్యర్థన మేరకు కోట్ల రూపాయలతో డ్రైనేజీలు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని,తాగునీటి సమస్య పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన ట్యాంకర్లు ఏర్పాటు చేయడం నూతన బోర్లు డ్రిల్లింగ్ చేసి ప్రజల నీటి కష్టాలను తీరుస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా మైనారిటీ నాయకుడు ఫ్రూట్ మండి సర్దార్,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,నవీన్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ తేజ్,విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ,గంగారపు రామ్మూర్తి నాయుడు, బొమ్మిశెట్టి పురుషోత్తం,మస్తాన్,రఫీ,డాన్స్ రెడ్డి,ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి,బిల్డర్ రామకృష్ణ,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మోడెం సిద్ధప్ప,మార్పురీ గాంధీ,నీలకంఠ, కె.వి నాగరాజు,పద్మమ్మ, జాఫరున్ని షా,మాజీ కౌన్సిలర్ రాధా,పులి మహాలక్ష్మి,క్లస్టర్ ఇంచార్జ్ రాజ్ కుమార్,వేమయ్య,కొప్పల హరినాథ్ ,అడ్వొకెట్ శైలజ,సికిందర్ ,ఇక్బాల్,టపాసుల బాబా,నాసిర్,షేక్ లతీఫ్,పోతబోలు వెంకటేష్,టౌన్ బ్యాంకు సోమశేఖర్ నాయుడు,మెడికల్ షాపు రమేష్ రెడ్డి,శ్రీనివాసులు నాయుడు,బాలమాలి శేఖర్,ఫిర్దోస్,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట మండలం కొత్త బోయిన పల్లి పి.యం.శ్రీ.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమికార్యక్రమం ఘనంగా నిర్వహించారు.బాల బాలికలు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆడి పాడి అందరినీ అలరించారు. అనంతరం ఉట్టి కార్యక్రమం నిర్వహించారు.చిన్నారులు ఉట్టి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా స్వచ్ఛత పక్వాడా 15 రోజుల కార్యక్రమంలో భాగంగా చేతుల పరిశుభ్రంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంకా ఈ సమావేశంలో ఉపాధ్యాయులు యం.ఓబులేసు, పి.జనార్ధన్, శేషగిరి, రాజయ్య, పి.శ్రీ రాములు,శివ ప్రసాద్ గౌడ్, ఎస్.ప్రభాకర్రావు,విజయ భాస్కర్, అనిల్, యం.చెన్న కేశవులు,సువర్ణ సుందరి, అమరావతి,మధువాణి, ప్రణవి, డి.శ్రీనివాసులు ఆచారి, యం.సాయినాథ్, ప్రశాంత్, సి.ఆర్.పి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.





# రాజంపేట అభివృద్ధిపై మంత్రి నారాయణతో డాక్టర్ నవీన్ కుమార్ భేటీ

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట మున్సిపాలిటీ సర్వాంగ సుందరీకరణ, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణను డాక్టర్ నవీన్ కుమార్ విజయవాడలో కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ భేటీలో రాజంపేట పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారిద్దరూ క్షుణ్ణంగా చర్చించారు. పట్టణంలో నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య నివారణకు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం అత్యంత ఆవశ్యకమని మంత్రికి వివరించారు. అలాగే కొత్తగా అందుబాటులోకి వస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేతో పట్టణ బైపాస్ రోడ్డును అనుసంధానించేలా కనెక్టివిటీ రోడ్లను మంజూరు చేయాలని కోరారు. వీటితో పాటు పట్టణంలోని ప్రధాన రోడ్ల విస్తరణ, డ్రైనేజీ కాలువల అభివృద్ధి, మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగుదల, పట్టణ సుందరీకరణ పనులకు తగినంత ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ... రాజంపేట పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. రాజంపేట అభివృద్ధి ప్రతిపాదనలపై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అవసరమైన నిధుల విడుదలపై హామీ ఇచ్చారని ఆయన వెల్లడించారు.



# ఉపాధి కింద పొలాలకు రోడ్లు వేయాలి

## - బిజెపి నేత గాలి హరిప్రసాద్

**వేంపల్లె ప్రజాసీమ:**

ఉపాధి హామీ పథకం కింద పొలాలకు వెళ్లే మార్గాన రోడ్లు వేయాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పుష్పలత కోరారు. గురువారం మండల పరిధిలోని బక్కనగారిపల్లి గ్రామా పొలాల మార్గాలను బిజెపి నేతలు రామచంద్రారెడ్డి, గాలి హరిప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన తాండా ప్రాంతానికి రైతులు సాగుచేస్తున్న తమ పంట పొలాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేదన్నారు. పంట ఉత్పత్తి, మార్కెటింగ్ సౌకర్యానికి అనుకులమైన రవాణా రస్తా లేదని, వర్షాలు పడినప్పుడు కాళ్లు మోపలేని దుస్థితి నెలకొని ఉందన్నారు. ఈ ప్రాంతంలో అధికారులు పర్యవేక్షణ చేసి వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవియాదవ్, రైతులు పాల్గొన్నారు.



# శ్లోకా పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

## - కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక శ్లోకా పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి వెల్లడించారు. గురువారం పాఠశాల ఆవరణలో విధ్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వలె అందమైన వేషధారణలతో అలరించారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. భక్తీగీతాలు, నృత్య ప్రదర్శనలు, శ్రీకృష్ణుడి బాల్య లీలలు చూపరులను ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విధ్యార్థులకు పండుగలు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# శాంతినికేతన్ హై స్కూల్ లో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్**

:పుల్లంపేట మండలంలోని శ్రీ శాంతినికేతన్ హై స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. రేపు జరగనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈ రోజు పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు శ్రీకృష్ణుని జీవిత విశేషాలపై ప్రసంగాలు, భక్తి గీతాలు, నృత్యాలు మరియు సాంస్కృతికకార్యక్రమాలతో అలరించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు ,రాధవేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారుభారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఉట్టి కొట్టే కార్యక్రమంతో వేడుకలువిజయవంతంగాముగిశాయి. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ అవ్వారు శ్రీనివాసులు .ప్రకాష్ ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు



# దేవత సతీష్ నూతన గృహంలో ఎంపీ మిథున్ రెడ్డి సందడి

## - ఘనస్వాగతం పలికిన సతీష్ కుటుంబ సభ్యులు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,శేష మహల్ థియేటర్ సమీపంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి,ఆర్యవైశ్య సంఘం ముఖ్యనాయకులు దేవత సతీష్ కుమార్ ఇటీవల నూతనంగా నిర్మించిన నివాస గృహానికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సందర్శించారు. బుధవారం సాయంత్రం దేవత సతీష్ ఇంటికి వెళ్లిన ఎంపీకి వారి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఎంతో సుందరీకరణంగా,విశాలమైన ప్రదేశంలో అద్భుతంగా నిర్మించిన నూతన గృహాన్ని చూసి ఎంపీ సంతోషాన్ని వ్యక్తపరిచారు. సతీష్ కుటుంబ సభ్యులతో కలిసి ఎంపీ ఫోటోలు దిగి ముచ్చటించారు. పలు రకాల స్వీట్స్,పండ్లు ఇతర పలు రకాల తినుబండారాలు అతిథులకు పెట్టారు. వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు,ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు ఎంపీని కలిసి ఫోటోకు దిగారు. సతీష్ కుటుంబ సభ్యులతో ఎంపీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వైఎస్ఆర్సీపీలో ఆర్యవైశ్యులకు ఎప్పుడు ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. దేవతా సతీష్ కు వైసిపిలో మంచి భవిష్యత్తు ఉందని ఎంపీ తెలియజేశారు. ఈ సందర్భంగా దేవతా సతీష్ మాట్లాడుతూ ఎంపీ ఎంతో సమర్ధవంతమైన నేత,అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడని కొనియాడారు. ఆయన మా నూతన గృహానికి విచ్చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్,పలువురు వైసీపీ నాయకులు,ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# మిట్స్ యూనివర్సిటీలో ఆకట్టుకున్న శ్రీక్రిష్ణాష్టమి వేడుకలు

## - ముఖ్య అతిథిగా హాజరైన ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో ఆర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ మరియు ఫిల్మ్ మేకర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకా నాథ్ మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత మరియు సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని అన్నారు. శ్రీకృష్ణుని జీవితం,బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, భగవద్గీత ద్వారా ఆయన ధర్మం,సత్యం, సమానత్వం వంటి విలువలను ప్రపంచానికి అందించారని తెలిపారు. భారతదేశంలో వివిధ ప్రాంతాల్లో విభిన్న పద్ధతుల్లో పండుగలను జరుపుకోవడం మన దేశంలోని సాంస్కృతిక వైవిధ్యానికి నిదర్శనమన్నారు. శ్రీకృష్ణాష్టమి పండుగ ప్రేమ,భక్తి,ఐకమత్యం,ధర్మం మరియు మానవతా విలువలను ప్రతిబింబిస్తుందన్నారు .విద్యార్థులు ఇలాంటి వేడుకల ద్వారా భారతీయ సంస్కృతి,సంప్రదాయాల వైభవాన్ని తెలుసుకోవాలని అన్నారు. వేడుకలో భాగంగా యూనివర్సిటీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సాంప్రదాయ నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఉట్టికొట్టడం వంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా,ఆర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ కో-ఆర్డినేటర్ వై.ప్రదీప్ కుమార్,ఎస్ఏసీ కో-కోఆర్డినేటర్ డాక్టర్ నవీన్ కుమార్,ఎఫ్.ఎమ్.సి ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ రియాజ్ అలీ,అధ్యాపకులు,సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# అసత్య ఆరోపణలు మాని అభివృద్ధికి సహకరించండి

## - ప్రజల అభిమానం చూరగొన్న నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా

## - పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే చర్యలు మానుకోండి

## - టిడిపి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య హితవు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధి,ప్రజా శ్రేయస్సుకై పరితపిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషాపై విమర్శలు చేయడం తగదని,అనవసర ఆరోపణలు మాని అభివృద్ధికి సహకరించాలని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య హితవు పలికారు .గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీసీ నాయకులు ముద్దిమడుగు రామ్మూర్తి,కలిచెర్ల రామ్మూర్తిలతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ ప్రజల దశాబ్దాల కల అయినటువంటి మదనపల్లి జిల్లాను సాకారం చేసిన ఘనత షాజహాన్ బాషాకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి మదనపల్లి సమస్యలను తీసుకెళ్లడంతోపాటు పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పనకు కోట్లాది రూపాయల నిధులను మం జూరు చేయించారన్నారు. నియోజకవర్గంలో సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేశారన్నారు. ముఖ్యంగా పట్టణ శివారు ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. మదనపల్లి ఎమ్మెల్యేగా రెండోసారి ఎన్నికై చరిత్ర సృష్టించడమే కాకుండా నియోజకవర్గాన్ని గణనీయమైన అభివృద్ధి చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఏకైక నాయకుడని కొనియాడారు. అంతేకాకుండా నియోజకవర్గంలో బడుగు,బలహీన వర్గాల వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ వారికి అండగా నిలిచారని ప్రశంసించారు. త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో కూటమి అభ్యర్థులు క్లీన్ స్వీప్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. దీనిని జీర్ణించుకోలేక కొంతమంది ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారని ఇది సమంజసం కాదని,ఇటువంటి ఆరోపణలు చేసి పార్టీ ప్రతిష్టను దిగజార్చవద్దని ఆయన సూచించారు.



# కడపలో 9 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

## ఇద్దరు నిందితుల అరెస్ట్.. ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్లు సీజ్

## కడప ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

**కడప, సెప్టెంబర్ 3(ప్రజాసీమ):**

కడప నగరంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఈఎస్‌టీఎఫ్, స్థానిక ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో సుమారు 9 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు కడప ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కడప ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. బుద్ధ టౌన్‌షిప్ నుంచి విశ్వేశ్వరయ్య సర్కిల్‌కు వెళ్లే రహదారిలోని శివానందపురం క్రికెట్ గ్రౌండ్ ప్రవేశం వద్ద గురువారం ఉదయం 8 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా వచ్చిన ఇద్దరు వ్యక్తులు అధికారులను చూసి తప్పించుకునేందుకు ప్రయత్నించడంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. గెజిటెడ్ అధికారి, పంచాయతీదారుల సమక్షంలో వాహనాన్ని తనిఖీ చేయగా తెల్లటి ప్లాస్టిక్ సంచిలో సుమారు 9 కిలోల ఎండు గంజాయి లభించినట్లు చెప్పారు.

అరెస్టయిన వారిలో అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం గుడియవాండ్లపల్లికి చెందిన మోటుపల్లి సతీష్ చంద్ర (25), కడప నగరంలోని చమ్ముమియాపేటకు చెందిన బొమ్మవరం రవి రాజ (26) ఉన్నారని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. విచారణలో సతీష్ చంద్ర అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లికి చెందిన కామేష్ అనే వ్యక్తి వద్ద కిలో రూ.5 వేల చొప్పున 10 కిలోల గంజాయిని కొనుగోలు చేసినట్లు, స్థానికంగా భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్న రవి రాజాతో కలిసి చిన్న ప్యాకెట్లుగా మార్చి ఒక్కో ప్యాకెట్‌ను రూ.500 నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నట్లు వెల్లడైందన్నారు. ఇప్పటికే ఒక కిలో విక్రయించగా, మిగిలిన 9 కిలోలను తరలిస్తుండగా పట్టుబడ్డారని తెలిపారు. సతీష్ చంద్రపై గతంలో కడప ఎక్సైజ్ స్టేషన్, కడప రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసులు నమోదై ఉన్నట్లు చెప్పారు. స్వాధీనం చేసుకున్న వాటిలో 9 కిలోల ఎండు గంజాయితో పాటు హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనం, వన్‌ప్లస్, ఒప్పో, ఐఫోన్-13 స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయని తెలిపారు. నిందితులపై మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు చెప్పారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కడప ఎక్సైజ్ ఈఎస్ రమేష్, ఏఈఎస్ పద్మావతి, సీఐ నీలకంఠారెడ్డి, విశ్వనాథరెడ్డి లు, ఎస్ఐ నరసింహ పాల్గొన్నారు.



# గొల్లప్రోలు మున్సిపాలిటీ ఓటర్ల జాబితా విడుదల

## -కమీషనర్ దివిజా సంపతి

**కాకినాడ జిల్లాప్రజా సీమ**

గొల్లప్రోలుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గొల్లప్రోలు పురపాలక సంఘ పరిధిలోని 23 వార్డుల ఫోటో ఎలక్టోరల్ ఓటర్ల ముసాయిదా జాబితాను గురువారం అధికారికంగా విడుదల చేసినట్లు మున్సిపల్ కమీషనర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సర్క్యులర్ ను అనుసరించి ఈ జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది 1 జనవరి 2026 నాటిని అర్హత తేదీగా ప్రామాణికంగా తీసుకుని పురపాలక సంఘంలోని మొత్తం 23 వార్డులకు విడివిడిగా ఈ వార్డు వైజ్ ఓటర్ లిస్టులను తయారు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిర్దేశించిన ప్రాఫార్మా-1 నందు ఈ ఓటర్ల వివరాలను ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచురించినట్లు కమీషనర్ వివరించారు. పట్టణ ప్రజలు,ఓటర్లు ఈ జాబితాను పరిశీలించవచ్చునని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# మదనపల్లెలో ఘనంగా హోంగార్డ్స్ దర్బార్ నిర్వహణ





## - పోలీస్ వ్యవస్థలో హోంగార్డుల సేవలు అత్యంత కీలకం

## - హోంగార్డ్ కమాండెంట్ ఏ.హనుమంతు వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు గురువారం మదనపల్లెలోని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో రాయలసీమ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఏ.హనుమంతు హోంగార్డ్స్ దర్బార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థలో హోంగార్డులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు .ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో నిబద్ధత,క్రమశిక్షణ పాటిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచాలని,విధి నిర్వహణలో ప్రజలతో స్నేహపూర్వకంగా ,మర్యా దగా వ్యవహరించాలన్నారు. సమాజానికి సమర్థవంతంగా సేవ చేయాలంటే ముందుగా సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని,వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సిబ్బంది శారీరక,మానసిక దృఢత్వం కోసం ప్రతిరోజూ యోగా,మెడిటేషన్ (ధ్యానం) చేయాలని ఆయన సూచించారు.ప్రయాణ సమయాల్లో ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని,రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ లైసెన్స్,వాహన బీమాతోపాటు వ్యక్తిగత జీవిత భీమా తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. దర్బార్‌లో బ్యాంక్ సిబ్బంది ద్వారా యాక్సిడెంటల్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్‌పై హోంగార్డులకు అవగాహన కల్పించారు.కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన పీఎంజెజెవై,పీఎంఎస్బివై పాలసీలు ఆటంకం లేకుండా రెన్యువల్ అయ్యేలా సిబ్బంది తమ బ్యాంకు ఖాతాల్లో సరిపడా నగదు ఉంచుకోవాలని సూచించారు.సిబ్బంది తమకున్న పలు సమస్యలను దర్బార్‌లో కమాండెంట్ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు.ఆ సమస్యలన్నింటినీ జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి,త్వరితగతిన పరిష్కారం దొరికేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ (హోంగార్డ్స్/ఏంటిఓ) కె.సురేష్ కుమార్ రెడ్డి,రిజర్వ్ ఇన్స్పెక్టర్ (వెల్ఫేర్) ఎం.రవికుమార్,ఏఆర్ఎస్ఐ బాలాజీ,ఏఆర్ హెడ్ కానిస్టేబుల్స్ రమేష్,లక్ష్మిరెడ్డి మరియు పెద్ద సంఖ్యలో హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీచైతన్యలో శ్రీకృష్ణ జన్మాష్టమి

## - రాధకృష్ణుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణ

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ బంద్రెడ్డి చక్రపాణి రెడ్డి వెల్లడించారు. గురువారం పాఠశాల ఆవరణలో విధ్యార్థులు రాధకృష్ణుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శ్రీకృష్ణుని బాల్య లీలలు, భక్తీ, ధర్మానికి సంబంధించిన సందేశాలు ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలు, ప్రసంగాలు ఆధ్యాత్మిక శోభ వెలిగెత్తాయి. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకృష్ణుడి జీవితం ప్రతి ఒక్కరికీ ధైర్యం, ధర్మం, కర్తవ్యనిష్ఠ, సత్యమార్గంలో నడవడానికి స్ఫూర్తి నిస్తోందన్నారు. పండుగ ప్రాముఖ్యత, సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలని కరస్పాండెంట్ విజ్ఞప్తి చేశారు.



# రాజు హై స్కూల్ లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు





**రాజంపేట,ప్రజా సీమ;**

రాజంపేట లోని రాజు హై స్కూల్ బ్రాంచ్ -1, బ్రాంచ్ -2 లో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా ఉపాధ్యాయులు కృష్ణత్వం గురించి విద్యార్థులకు తెలియచేశారు. తొలుత ప్రత్యేకంగా తయారు చేసిన వేదికపై శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. ఈకార్యక్రమంలో రాజు హై స్కూల్ సిఈఓ గుంటిమడుగు రఘురామరాజు, బ్రాంచ్ - 1, బ్రాంచ్ - 2 హెడ్మాస్టర్ లు వి.మోహన్ రెడ్డి, జయప్రకాష్, లోయర్ సెక్షన్ ఇంచార్జ్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు గోవర్ధనగిరిలో ప్రత్యేక ఏర్పాట్లు

## - ఆధ్యాత్మిక కార్యక్రమాలు,భక్తులకు అన్నప్రసాద వితరణ

## - భక్తులు,ప్రజలు తరలి రావాలని ఆలయ కమిటీ పిలుపు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రాయలసీమకే తలమానికంగా మదనపల్లె పట్టణం గోవర్ధనగిరి అనపగుట్టలోని వెలసిన శ్రీకృష్ణ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు.ఆలయ ట్రస్ట్ చైర్మన్ గురుశంకర్ యాదవ్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ సందర్భంగా గురు శంకర్ యాదవ్,రెడ్డెప్ప యాదవ్,గంగాధర్ యాదవ్ లు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయంలో అభిషేకం,కళ్యాణోత్సవం,ఉట్ల ఉత్సవం,వసంతోత్సవం,స్వామివారి ఊరేగింపు,సాంస్కృతిక కార్య క్రమాలు,ముఖ్య అతిథుల ఉపన్యాసాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం భక్తుల కోసం ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన శ్రీకృష్ణ ఆలయానికి స్వామి వారి భక్తులతోపాటు,రాజకీయాలకు అతీతంగా నాయకులు,ప్రముఖులు,ప్రజలు,పరిసర నియోజకవర్గాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని కృపకు పాత్రులు కావాలని కోరారు.భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







# మదనపల్లె పట్టణంలో 1,16,958 మంది ఓటర్లు

## - మునిసిపాలిటీ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

## - ఓటర్లు తమ పేర్లు,వివరాలను పరిశీలించుకోవాలి

## - మునిసిపల్ కమిషనర్ ప్రమీల వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె పురపాలక సంఘంలోని 48 వార్డులకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమీల తెలిపారు.గురువారం మున్సిపల్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడిన ఆమె జాబితాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.వార్డుల పునర్విభజన ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో గతంలో ఉన్న 35 వార్డుల స్థానంలో ప్రస్తుతం 48 వార్డులకు ఓటర్ల జాబితాను రూపొందించినట్లు చెప్పారు.రాష్ట్ర ఎన్నికల సంఘం,పురపాలక పరిపాలన శాఖ మార్గదర్శకాల మేరకు జనవరి 01,2026ను అర్హత తేదీగా పరిగణించి,164-మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పట్టణ పోలింగ్ కేంద్రాల ఆధారంగా వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను రూపొందించినట్లు ప్రమీల వివరించారు.మున్సిపాలిటీలోని 48 వార్డుల్లో మొత్తం 1,16,958 మంది ఓటర్లు ఉన్నారని కమిషనర్ తెలిపారు.వీరిలో 56,862 మంది పురుషులు,60,083 మంది మహిళలు,13 మంది ఇతరులు ఉన్నట్లు చెప్పారు.పురుష ఓటర్లతో పోలిస్తే మహిళా ఓటర్లు 3,221 మంది అధికంగా ఉన్నారని పేర్కొన్నారు.ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రజల పరిశీలన కోసం మున్సిపల్ కార్యాలయం,తహసీల్దార్ కార్యాలయం, సబ్‌కలెక్టర్ కార్యాలయం, కలెక్టరేట్‌లో అందుబాటులో ఉంచినట్లు ప్రమీల తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు కూడా జాబితా ప్రతులను అందజేస్తున్నట్లు చెప్పారు.అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో పేరు ఉన్న ప్రతి ఓటరు పేరు సంబంధిత మున్సిపల్ వార్డు జాబితాలోనూ ఉంటుందని స్పష్టం చేశారు.ముసాయిదా జాబితాలో పేరు,వయస్సు,చిరునామా,ఇంటి నంబరు తదితర వివరాల్లో తప్పులు లేదా మార్పులు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో నేరుగా సవరణ చేయడానికి అవకాశం లేదని కమిషనర్ తెలిపారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఫారం-8 ద్వారా సవరణకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కాని అర్హులు ఫారం-6 ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఈఆర్వో ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చన్నారు.ఈఆర్వో ఆమోదం అనంతరం అర్హులైన వారి పేర్లను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అనుబంధ ఓటర్ల జాబితాలో చేర్చనున్నట్లు ప్రమీల తెలిపారు.ప్రతి ఓటరూ ముసాయిదా జాబితాలో తమ పేరు,వివరాలను పరిశీలించుకోవాలని,ఏవైనా సవరణలు అవసరమైతే నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సూచించారు.



# పైప్ లైన్ లీకేజీతో తాగునీరు కలుషితం

## - జనసేన నేత పోతిరెడ్డి చలపతి

**వేంపల్లె ప్రజాసీమ:**

ఇడుపులపాయ గ్రామ పంచాయతీలోని మారుతి నగర్ ప్రాంతంలో తాగునీటి పైప్ లైన్ లీకేజీ కారణంగా కలుషితం అవుతున్నట్లు జనసేన నేత పోతిరెడ్డి చలపతి వెల్లడించారు. గురువారం ఇడుపులపాయలోని సచివాలయంలో ఎంపిడిఓ కుళాయమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి చలపతి ఆయా సమస్యలపై ఎంపిడిఓ దృష్టికి తీసుకెళ్లారు. మారుతి నగర్ లో పైప్ లైన్ లీకేజీతో మురికి నీరు.. తాగునీటి ట్యాంక్ లోకి చేరుతుందన్నారు. ఆ ట్యాంక్ ద్వారానే గ్రామ ప్రజలకు తాగునీరు అందుతుందని.. ఆ నీరు త్రాగడం వల్ల ప్రజలు అస్వస్థతకు గురై అవకాశం ఉందని, దీనిపై దృష్టి సారించి సత్వరమే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎంపిడిఓకు విన్నవించారు. అలాగే మరోవైపు ఆ ప్రాంతంలో పందుల సంచారం ఎక్కువగా ఉండడంతో చుట్టూ పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతోందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎంపిడిఓ పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు.



# పిఠాపురంలో విద్యాసంస్థల వద్ద పోలీసుల మెరుపు తనిఖీలు:

**పొగాకు ఉత్పత్తులు అమ్మితే జైలుకే -దుకాణదారులకు పోలీసులు గట్టి వార్నింగ్**

పిఠాపురం: (ప్రజా సీమ )

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వారిని వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్' కార్యక్రమంలో భాగంగా గురువారం కాకినాడ జిల్లా పిఠాపురం టౌన్ పరిధిలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. కాకినాడ ఈగల్ సెల్ మరియు పిఠాపురం టౌన్ పోలీస్ సిబ్బంది సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు.పట్టణంలోని వివిధ విద్యాసంస్థల పరిసర ప్రాంతాలు, పాన్ షాపులు, పలు అనుమానాస్పద ప్రదేశాలపై పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఈ తనిఖీల్లో కోట్పా (జ్యూబా) చట్ట నిబంధనలను ఉల్లంఘించి, విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న పలు దుకాణాలపై జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు దుకాణదారులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం కానీ, మైనర్లకు వీటిని విక్రయించడం కానీ చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కోట్పా చట్టం ప్రకారం కఠినమైన క్రిమినల్ చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ అవగాహన కల్పించారు.సమాజంలో పొగాకు, మాదకద్రవ్యాల (డ్రగ్స్) అక్రమ విక్రయాలను అరికట్టేందుకు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అధికారులు పేర్కొన్నారు. ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే, వెంటనే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ తనిఖీల్లో ఈగల్ సెల్ ప్రతినిధులు, పిఠాపురం టౌన్ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ెండింగ్ ఓటర్ల విచారణ సత్వరమే పూర్తి చేయాలి

**- అధికారులకు తెలుగుదేశం నేతల విజ్ఞప్తి**

మదనపల్లె (ప్రజా సీమ) :

సర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న ఓటర్ల విచారణను వేగవంతంగా పూర్తిచేసి,అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు భద్రంగా ఉండేలా చూడాలని టీడీపీ నాయకులు అధికారులను కోరారు.మదనపల్లె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగిన సమీక్షా సమావేశంలో రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు పాల్గొన్నారు.జిల్లాలో 1,31,085 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయగా,93,271 మంది విచారణ పూర్తయిందని అధికారులు తెలిపారు.అర్హత ఓ ఒక్క ఓటరు తమ ఓటు హక్కును కోల్పోకూడదన్నారు.మిగిలిన విచారణను కూడా త్వరగా పూర్తి చేసి,సర్ ప్రక్రియను పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలని టీడీపీ నాయకులు కోరారు.ఈ మేరకు జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.



# పుల్లంపేటలో ఎస్ఐఆర్ హియరింగ్ కార్యక్రమం నిర్వహణ

పుల్లంపేట, మేజర్ న్యూస్:

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలోని ఎస్‌బీవీడీ సభ జూనియర్ కళాశాలలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) హియరింగ్ కార్యక్రమం నిర్వహించారు. గతంలో వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న ఓటర్లు హాజరై తమ ఓటు హక్కు కొనసాగేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అధికారులకు సమర్పించారు.ఈ సందర్భంగా ఓటర్లు మాట్లాడుతూ, ఓటరు జాబితాలో పేర్లు, స్పెల్లింగ్ వంటి చిన్నపాటి పొరపాట్ల కారణంగా తమ ఓటును తొలగించవద్దని అధికారులను కోరారు. అవసరమైన అన్ని పత్రాలు సమర్పిస్తున్నామని, తమ ఓటు హక్కును పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు.హియరింగ్‌కు వచ్చిన ఓటర్లను వారి పత్రాలు పరిశీలించిన వెరిఫికేషన్ అధికారి ఏవో శ్రీధర్ రెడ్డి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటర్ లిస్టులో ఉంటుందని ఆయన ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు శ్రీనివాసులు ఆనంద్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యునిగా కామ్రేడ్ జి. ఈశ్వరయ్య ఎన్నిక

**ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమకర్త స్నేహశీలి కడప జిల్లా ముద్దుబిడ్డ కు అరుదైన గౌరవం**






ప్రజాసీమ న్యూస్:

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఆంధ్రప్రదేశ్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జి. ఈశ్వరయ్య ఎన్నిక కావడం పట్ల పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు, కార్మిక ఉద్యమ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కామ్రేడ్ జి. ఈశ్వరయ్య సుదీర్ఘకాలంగా విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేస్తూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నారు. కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, యువత, మహిళలు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటాలు విశేషమైనవి.ఆంధ్రప్రదేశ్‌లో సీపీఐ పార్టీని బలోపేతం చేయడంలో, ప్రజా ఉద్యమాలను విస్తరించడంలో, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించడంలో కామ్రేడ్ ఈశ్వరయ్య కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన నిరంతరం తన గొంతును వినిపిస్తున్నారు.ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ అనుకూల, కార్మిక–రైతు వ్యతిరేక విధానాలు అమలవుతున్న నేపథ్యంలో, సీపీఐ జాతీయ కార్యవర్గంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కామ్రేడ్ జి. ఈశ్వరయ్య ఎన్నిక కావడం రాష్ట్ర ప్రజా ఉద్యమాలకు మరింత బలాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలను జాతీయ స్థాయిలో మరింత సమర్థవంతంగా ప్రస్తావించేందుకు ఈ అవకాశం ఉపయోగపడుతుందని తెలిపారు.కామ్రేడ్ జి. ఈశ్వరయ్య నాయకత్వంలో సీపీఐ పార్టీ మరింత బలోపేతం కావాలని ప్రజల సమస్యలపై పోరాటాలు మరింత ఉధృతం కావాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు హృదయపూర్వక అభినందనలను సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ , జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ కె నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, మరో జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరావు జాతీయ సమితి సభ్యులు జేవీ సత్యనారాయణ మూర్తి, తాటిపాక మధు, పి హరినాథ్ రెడ్డి, రావుల పల్లి రవీంద్రనాథ్ మనోహర్ నాయుడు. సరోజినమ్మ తెలియజేశారు

# సరిహద్దు గోడ తగాదాలో వ్యక్తి మృతి

**తల్లి, కుమారుడి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు**

కాకినాడ జిల్లా ప్రజా సీమ

గొల్లప్రోలు,సరిహద్దు గోడ విషయంలో జరిగిన వివాదం దాడికి దారితీసి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనలో తల్లి, కుమారుడిని గొల్లప్రోలు పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం.. చేబ్రోలు గ్రామం కొత్తపేటకు చెందిన వులవకాయల సత్తిబాబు, అదే గ్రామానికి చెందిన దూళిపూడి యేసమ్మ కుటుంబాల మధ్య సరిహద్దు గోడ విషయమై వివాదం జరిగింది. ఈ క్రమంలో యేసమ్మ తన కుమారుడు దూళిపూడి మహేష్‌ను రెచ్చగొట్టగా.. మహేష్ సత్తిబాబుపై దాడి చేసి కొట్టాడు. తీవ్రంగా గాయపడిన సత్తిబాబు అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.ఘటన అనంతరం మహేష్, అతని తల్లి యేసమ్మ అక్కడి నుంచి పరారయ్యారు. దీనిపై గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 136/2025, సెక్షన్ 105 ర/ష 3(5) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి పిఠాపురం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీనివాస్ దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తమ కోసం గాలిస్తున్న విషయం తెలుసుకున్న నిందితులు దూళిపూడి మహేష్ (19), అతని తల్లి దూళిపూడి యేసమ్మ (41) గురువారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సమక్షంలో లొంగిపోయారు. అనంతరం సీఐ జి.



శ్రీనివాస్ వారిని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# వేరుశెనగ సాగులో మెలుకువలు పాటిస్తే అధిక దిగుబడులు







**- జిల్లా వ్యవసాయ అధికారి హరిప్రియ,ఏడిఏ మజీద్ అహ్మద్ వెల్లడి**

**- బాలకవారిపల్లిలో అవగాహన కార్యక్రమం**

కురబలకోట (ప్రజా సీమ) :

తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,బాలకవారిపల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం రైతులకు వీసీసీ గ్రౌండ్ నట్ స్కీం,ఎల్‌నినో ప్రభావాలు,వేరుశెనగ పంట యాజమాన్య పద్ధతులు, పంటల బీమాపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి హరిప్రియ,ఏడిఏ మజీద్ అహ్మద్,టెక్నికల్ ఏఓ నవనాథ్ బాబు,మండల వ్యవసాయ అధికారి వినూతతోపాటు రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వీసీసీ గ్రౌండ్ నట్ స్కీం ద్వారా రైతులకు అందించే ప్రయోజనాలు,పథకం అమలు విధానం మరియు రైతులు పాటించాల్సిన ముఖ్యమైన సూచనలను అధికారులు వివరించారు.వేరుశెనగ సాగులో నాణ్యమైన విత్తనాల ఎంపిక,విత్తన శుద్ధి,సరైన విత్తన మోతాదు,సకాలంలో విత్తడం,సమతుల్య ఎరువుల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం,ఉష్ణోగ్రతల్లో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంట యాజమాన్య చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు.నేలలో తేమను సంరక్షించడం,అవసరాన్ని బట్టి నీటి వినియోగం,కలుపు నివారణ,చీడపీడలు మరియు తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.వేరుశెనగలో ఆకుమచ్చ తెగులు,కాండం కుళ్లు,వేరుకుళ్లు,పురుగుల ఉధృతి వంటి సమస్యలను రైతులు ఎప్పటికప్పుడు గమనించి,వ్యవసాయ శాఖ సిఫార్సుల మేరకు మాత్రమే సస్యరక్షణ మందులను వినియోగించాలని సూచించారు.అధికంగా యూరియా వంటి ఎరువులు వినియోగించకుండా పంటకు అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందించాలని తెలిపారు.అలాగే పంటల బీమా ప్రాధాన్యతను వివరిస్తూ,ప్రకృతి వైపరీత్యాలు,వర్షాభావం,అధిక వర్షాలు తదితర కారణాలతో పంట నష్టపోయినప్పుడు రైతులకు ఆర్థిక భద్రత కల్పించడంలో పంటల బీమా ఎంతో ఉపయోగకరమని తెలిపారు.అర్హులైన రైతులు నిర్ణీత గడువులో పంటల బీమా చేసుకోవాలని సూచించారు.రైతులు తమ వేరుశెనగ పంటను ఈ–క్రాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ,వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న పథకాలు ,నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పంటల బీమా మరియు ఇతర ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేస్తూ శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా వేరుశెనగలో అధిక దిగుబడులు,నాణ్యమైన ఉత్పత్తి సాధించవచ్చునని సూచించారు.ఈ కార్యక్రమంలో బాలకవారిపల్లి రైతులు,రైతు సేవా కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమం

పిఠాపురం: (ప్రజా సీమ )




స్థానిక ఆర్ఆర్‌బి హెచ్ఆర్ హైస్కూల్ నందు గురువారం కాకినాడ ఈగల్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు "డ్రగ్స్ వద్దు బ్రో" అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి రవితేజ మాట్లాడుతూ.. నేటి యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యసనాలకు దూరంగా ఉంటూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి భాగస్వాములు కావాలని కోరారు.సమాజంలో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ సెల్ సిబ్బంది సూర్య చక్ర, జగదీష్‌లతో పాటు పాఠశాల సిబ్బంది పి. చంద్రబాబు, జి. శ్రీనివాసరావు, ఎసిఎస్. రామకృష్ణ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# పురుషోత్తపట్నంపై వర్మ సంచలన వ్యాఖ్యలు

## 'ప్రాజెక్టు పునఃప్రారంభానికి చంద్రబాబు హామీ ఇచ్చారు'

## గత పాలకులు ప్రాజెక్టును అడ్డుకున్నారు.. రైతులకు అన్యాయం చేశారు





**కాకినాడ జిల్లా(ప్రజా సీమ )**

పిఠాపురంపురుషోత్తపట్నం ప్రాజెక్టుపై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో సీటు త్యాగం చేసిన సమయంలోనే నిలిచిపోయిన పురుషోత్తపట్నం ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని చంద్రబాబు వద్ద హామీ తీసుకున్నానని ఆయన తెలిపారు. కత్తిపూడి వద్ద గోదావరి జలాలకు నమస్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. పురుషోత్తపట్నం ప్రాజెక్టును నిలిపివేయాలని గతంలో ఉన్న ఎమ్మెల్యే, ఎంపీలు లేఖలు ఇచ్చారని వర్మ ఆరోపించారు. ప్రాజెక్టు కోసం రైతులు రోడ్డెక్కిన సమయంలోనూ వారు స్పందించలేదన్నారు. పురుషోత్తపట్నం కోసం పిఠాపురం టీడీపీ చేసిన పోరాటమే కీలకమని పేర్కొన్నారు. చంద్రబాబు పాదయాత్ర సందర్భంగా రైతుల సమస్యలను తెలుసుకున్న అనంతరం ఈ ప్రాజెక్టు ఆలోచనకు రూపకల్పన జరిగిందన్నారు.

**రూ.1,650 కోట్లతో పూర్తి**

చంద్రబాబు ప్రభుత్వం కేవలం ఎనిమిది నెలల్లో రూ.1,650 కోట్లతో పురుషోత్తపట్నం ప్రాజెక్టును పూర్తి చేసిందని వర్మ పేర్కొన్నారు. పిఠాపురంలోనే ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందన్నారు. ప్రాజెక్టు ద్వారా ఏలేరు పరిధిలోని ఐదు నియోజకవర్గాల రైతులకు సాగునీరు అందే అవకాశం ఉందని, లక్ష ఎకరాలకు రెండు పంటలకు నీరు అందుతుందని తెలిపారు. పురుషోత్తపట్నం నుంచి పోలవరం ఎడమ కాలువ ద్వారా 3,400 క్యూసెక్కుల నీరు అనకాపల్లి వైపు వెళ్లిందన్నారు. గ్రావిటీ ద్వారా తుని ప్రాంతానికి కూడా సాగునీరు అందించే అవకాశం ఉందని వివరించారు.

**'వైసీపీ హయాంలో పనులకు అడ్డంకులు'**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పురుషోత్తపట్నం, సుజల స్రవంతి పనులను అడ్డుకున్నారని వర్మ ఆరోపించారు. పిఠాపురం రైతులకు అన్యాయం చేసేలా ఏలేరు నుంచి పైపుల ద్వారా తాండవకు నీటిని తరలించే ప్రయత్నం చేశారని విమర్శించారు. 'తాండవకు సాగునీరు అవసరం లేదని దాడిశెట్టి రాజా చెప్పాలి. పురుషోత్తపట్నం ప్రాజెక్టును ఎందుకు అడ్డుకున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి' అని వర్మ డిమాండ్ చేశారు. పోలవరం పనుల్లో అక్రమాలకు పాల్పడి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కాలువల్లో రాళ్లు వదిలేసి, మట్టి ఉన్న ప్రాంతాల్లో తవ్వకాలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు.'తన తీరు మార్చుకోకపోతే ప్రజలు బుద్ధి చెబుతారు' అంటూ దాడిశెట్టి రాజాను వర్మ హెచ్చరించారు.

**'చంద్రబాబు అపర భగీరథుడు'**

పురుషోత్తపట్నం ప్రాజెక్టు ద్వారా ఐదు జిల్లాల పరిధిలో లక్షల ఎకరాలకు సాగునీరు అందే పరిస్థితి ఏర్పడిందని వర్మ పేర్కొన్నారు. రైతుల సాగునీటి అవసరాలను తీర్చే దిశగా ప్రాజెక్టును పూర్తి చేసిన చంద్రబాబును 'అపర భగీరథుడు'గా అభివర్ణించారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాలు

## - విద్యార్థులకు అల్పాహారం,దంత వైద్య శిబిరం

## - వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వీవీ కృష్ణారావు వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

కేసి గుప్తా జయంతి,వాసవి వారోత్సవాల్లో భాగంగా మదనపల్లె పట్టణం ఫైర్ ఆఫీస్ ఎదుట గల బాలసదన్ లో విద్యార్థులకు మదనపల్లె వాసవిక్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం,స్నాక్స్ అందజేయడం జరిగిందని ప్రెసిడెంట్ వీవీ కృష్ణారావు తెలిపారు.అదే క్రమంలో శ్రీకృష్ణ మునిసిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు సుమారు వంద మంది విద్యార్థులకు సాయివాసవి డెంటల్ కేర్ హాస్పిటల్ డాక్టర్ నరేష్,డాక్టర్ స్వాతిల సమక్షంలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి,వైద్యుల సూచన మేరకు పేస్టు,బ్రష్ తోపాటు స్నాక్స్ అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించి సలహాలు,సూచనలు అందించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అదే క్రమంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామని కృష్ణారావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో సెక్రటరీ వినయ్ కుమార్,ట్రెజరర్ కోట చంద్రశేఖర్ గుప్తా,డిస్టిక్ ఆఫీసర్ అక్కిశెట్టి శ్రీనాథ్,పూర్వపు అధ్యక్షులు పులి రాజ్ ఆనంద్,రాచపల్లి రాజేష్,రాచపల్లి రాఘ వేంద్ర,సూర్య విజయ్ కుమార్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బి.కే అనిల్ కుమార్ సభ్యులు పి.మునిరాజ,వై.సంతోష్ కుమార్లు పాల్గొన్నారు.






# జిల్లా ఉపాధ్యాయుడుకి అంతర్జాతీయస్థాయి గుర్తింపు

## - ఆర్.సిద్ధారెడ్డికి తుర్కు యూనివర్సిటీ ప్రశంసా పత్రం ప్రదానం

## - అభినందించిన అన్నమయ్య డీఈవో సుబ్రహ్మణ్యం





**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా నుండి ఉపాధ్యాయుడు ఆర్.సిద్ధారెడ్డికి అంతర్జాతీయస్థాయి ఖ్యాతి లభించింది.ఫిన్ లాండ్ దేశం తుర్కు యూనివర్సిటీ ప్రశంసా పత్రం ప్రదానం చేసింది.సరిహద్దు గ్రామం నుంచి ప్రస్థానం ప్రారంభించి,సమర్థవంతమైన బోధనా పద్ధతులు,క్రమశిక్షణ,నిరంతర కృషి ద్వారా రాష్ట్ర,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆదర్శ ఉపాధ్యాయుడు ఆర్.సిద్ధారెడ్డి విద్యా రంగంలో వారు అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిని ఫిన్లాండ్ విద్యా విధాన అధ్యయన యాత్రకు ఎంపిక చేసింది. అన్నమయ్య జిల్లా ,పెద్దతిప్పసముద్రం మండలం నవాబు కోట పంచాయతీ పరిధిలోని కర్ణాటక సరిహద్దు మారుమూల గ్రామమైన వరికశు వుపల్లికి చెందిన ఆర్.సిద్ధారెడ్డి ప్రాథమిక విద్యను స్వగ్రామంలోనే పూర్తి చేశారు.అనంతరం జడ్పీహెచ్ఎస్ టి.సదుం పాఠశాలలో ఉన్నత విద్య,బి.కొత్తకోట ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్,మదపల్లె బి.టి కళాశాలలో బి.ఏ,శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ఎం.ఏ, మరియు అన్నామలై యూనివర్సిటీలో బి.ఎడ్ పూర్తి



చేశారు.2000 సంవత్సరంలో డిఎస్సీ ద్వారా సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ )గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు.ఉపాధ్యాయుడిగా పనిచేసిన ప్రతి పాఠశాలలోనూ తనదైన ముద్ర వేస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, పాఠశాలల రూపురేఖలు మార్చడానికి ఆర్.సిద్ధారెడ్డి నిరంతరం శ్రమించారు.విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా క్రియేటివ్ లెర్నింగ్ మెథడ్స్ అమలు,దాతల సహకారం మరియు ప్రభుత్వ నిధులతో పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల మెరుగుదల,స్వచ్ఛ భారత్,స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర నేషనల్ గ్రీన్ క్రాఫ్ట్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం,భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులలో సేవాభావం ,క్రమశిక్షణ పెంపొందించడం.పాఠశాల స్థాయిలో మొదట ఆనందలహరి అభ్యసనం మరియు ఇతర శిశు కేంద్రిత బోధనా విధానాలను చక్కగా అమలు చేశారు.ఆయన పనితీరును పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఫిన్లాండ్ విద్యావిధానం పరిశీలన యాత్రకు ఎంపిక చేశారు.ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఫిన్లాండ్ విద్యావిధానం అంతర్జాతీయంగా ప్రథమ స్థానంలో ఉన్న విషయం తెలిసింది.అక్కడ జరుగుతున్న వినూత్న విద్యా విధానాన్ని నేరుగా పరిశీలించి,మన రాష్ట్రంలో అమలు చేయడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 29 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసింది.ఈ ప్రతిష్టాత్మక విదేశీ అధ్యయన యాత్రకు అన్నమయ్య జిల్లా నుండి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఆర్.సిద్ధారెడ్డి బయలుదేరి వెళ్లారు.వీరు ఆగస్ట్ 15 నుండి 28వ తేదీ వరకు ఫిన్లాండ్ దేశంలోని తుర్కు యూనివర్సిటీ పరిధిలోని అంగనవాడీలు, పూర్వ ప్రాథమిక విద్య,ప్రాథమిక విద్య,ఉన్నత విద్య,యూనివర్సిటీ విద్యాసంస్థలను,వృత్తి విద్యాసంస్థలలో జరుగుతున్న విద్యా విధానం,పాఠశాల పనితీరు,ఉపాధ్యాయుల పనితీరు,పాఠశాల మౌలిక వసతులు ,ఆధునిక సంకేతక పద్ధతులు గురించి అధ్యయనంచేయడం జరిగింది.అనంతరం జరిగిన గ్రాడ్యుయేషన్ డేలో తుర్కు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మాయా పితాల,ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తమీం అన్సారియా చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.యాత్రను దిగ్విజయంగా పూర్తిచేసి ఏపీకి తిరిగి వచ్చారు.అక్కడ పరిశీలించిన అన్ని అంశాలను మన రాష్ట్ర పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి సరికొత్త విద్యా విధానాలను మన జిల్లాలో ప్రవేశపెట్టాలని డీఈవో సుబ్రహ్మణ్యం సిద్ధారెడ్డిని అవినందిస్తూ తెలియజేశారు.

# ఓటర్ల విచారణను త్వరితగతిన పూర్తి చేయాలి

## - సర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

## - అధికారులకు వైఎస్సార్‌సీపీ నాయకుల విజ్ఞప్తి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్,పార్టీ పట్టణ అధ్యక్షుడు జింకా చలపతి,మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్. రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో సర్ ప్రక్రియలో భాగంగా 1,31,085 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయగా,ఇప్పటి వరకు 93,271 మంది ఓటర్లను మాత్రమే విచారించినట్లు అధికారులు వెల్లడించారని తెలిపారు.మిగిలిన ఓటర్ల విచారణను కూడా ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.ప్రత్యేకంగా నియోజకవర్గాల వారీగా పెండింగ్‌లో ఉన్న విచారణలపై అధికారులు మరింత దృష్టి సారించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు.ప్రస్తుతం పీలేరు నియోజకవర్గంలో 36.21 శాతం,తంబళ్లపల్లె నియోజకవర్గంలో 34.16 శాతం,పుంగనూరు నియోజకవర్గంలో 30.24 శాతం,రాయచోటి నియోజకవర్గంలో 29.16 శాతం,మదనపల్లె నియోజకవర్గంలో 11.70 శాతం మంది ఓటర్ల విచారణ ఇంకా పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు.సర్ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరుకు తన ఓటు హక్కు కొనసాగేందుకు అవకాశం కల్పించడంతోపాటు,అనర్హులు లేదా డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం గుర్తించడం అధికారుల బాధ్యత అని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు.ఎలాంటి అర్హత కలిగిన ఓటరు కూడా కేవలం విచారణ పూర్తికాకపోవడం లేదా పరిపాలనా జాప్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో సర్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు అవసరమైన సహకారాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున బూత్ స్థాయి ఏజెంట్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికారులకు అన్ని విధాలా అందిస్తారని వారు తెలిపారు.ఈ మేరకు వారు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.అధికారులు పెండింగ్‌లో ఉన్న విచారణలను వేగవంతం చేసి,పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు విజ్ఞప్తి చేశారు.



# పెద్దపల్లి గ్రామపంచాయతీలో జోరుగా ఇంటింటికి తెలుగుదేశం

**సిద్ధవటం (ప్రజా సీమ)**



పెద్దపల్లి లో ముగింపు దశకు చేరుకున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంరాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీచమర్తి జగన్మోహన్ రాజు గారి ఆదేశాల మేరకు గురువారం పెద్దపల్లి గ్రామపంచాయతీ బూతు నెంబర్ 24 25 28 నందు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ముమ్మరంగా సాగింది. టిడిపి నేతలు కార్యకర్తలు శ్రేణులందరూ ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయా లేవా అని ఆరా తీశారు. గ్రామపంచాయతీలోని అన్ని ప్రదేశాలలో కుటుంబ సభ్యులతో సహా అందరూ సంతోషంగా తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. ఇన్ని సంవత్సరాలలో ఇటువంటి ప్రభుత్వాన్ని ఏనాడో చూడలేదని కూటమి ప్రభుత్వం కలకాలం వర్ధిల్లాలని గ్రామ ప్రజలు సంక్షేమ పథకాల లబ్ధిదారులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల క్లస్టర్ ఇంచార్జ్ రాజా నాయుడు, రాజంపేట నియోజకవర్గ బీసీ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, పెద్దపల్లి సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, మండల ఐటీడీపీ అధ్యక్షులు హరిప్రసాద్, భాకరాపేట యూనిట్ కన్వీనర్ సుబ్బరాజా, బూత్ కన్వీనర్ ఓబులేసు,మండల కమిటీ మెంబర్ రెడ్దయ్య, బాలనరసింహులు, గ్రామంలోని పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ రాజా నాయుడు మాట్లాడుతూ పెద్దపల్లి గ్రామంలో 25, 28 మరియు 40 బూతులను ఇంటింటి ప్రచారం పూర్తి చేసాము అని ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఎక్కడ వెళ్లిన తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలియజేశారు. ఇదే ఉత్సాహం రాబోవు స్థానిక ఎలక్షన్లలో కూడా చూపించి కూటమి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పిల్లలు పెద్దలు జై తెలుగుదేశం జై కూటమి ప్రభుత్వం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కార్యక్రమంలో పాల్గొనడం చాలా చాలా సంతోషాన్ని ఇస్తున్నదని మండలంలోని అన్ని పంచాయతీలలో విజయదుందుభి మోగించడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు.



# ఎన్టీఆర్ 'డ్రాగన్' లో షాహిద్ కపూర్, ఆలియా భట్.?



ఎన్టీఆర్ -- ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ ప్రాజెక్ట్ 'డ్రాగన్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్, ప్రముఖ నటి ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన వార్తలు అటు బీ టౌన్‌తో పాటు ఇటు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఇందులో షాహిద్ కపూర్ పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించనుండగా, ఆలియా భట్ కీలకమైన పాత్రలో ఎన్టీఆర్ సరసన నటించనున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో మరియు టాలీవుడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ ప్రాజెక్ట్‌ను ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్, యువ సుధా ఆర్ట్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# 'ఖైదీ 2'పై కార్తి ఫన్నీ కౌంటర్



కోలీవుడ్‌లో తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో కార్తి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'సర్దార్ 2' త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ ప్రమోషన్స్‌లో కార్తి చేసిన ఓ ఫన్నీ కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎప్పటి నుంచో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఖైదీ 2' గురించి ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నకు కార్తి తనదైన స్టైల్‌లో సమాధానం ఇచ్చారు. అంతేకాదు.. దర్శకుడు లోకేష్ కనగరాజ్‌పై సరదాగా వేసిన కౌంటర్‌తో ఈవెంట్‌లో నవ్వులు, విజిల్స్ మోగిపోయాయి. 'సర్దార్ 2' ఈవెంట్‌లో అభిమానులు ఒక్కసారిగా లి'ఖైదీ 2 అప్‌డేట్ కావాలి' అంటూ గట్టిగా నినాదాలు చేశారు. దీంతో కార్తి నవ్వుతూ స్పందించారు. ముందుగా సెప్టెంబర్ 10న థియేటర్లలోకి రాబోతున్న 'సర్దార్ 2' సినిమాను చూడాలని, ఆ తర్వాత 'ఖైదీ 2'ను ప్రారంభిస్తామని ఫ్యాన్స్‌కు సరదాగా ప్రామిస్ చేశారు. అక్కడితో ఆగకుండా లోకేష్ కనగరాజ్ గురించి కూడా కార్తి ఫన్నీగా కామెంట్ చేశారు. ప్రస్తుతం లోకేష్ సినిమాలు తీయడం పక్కన పెట్టి యాక్టింగ్ చేస్తూ ఊళ్లు తిరుగుతున్నాడంటూ సరదాగా కౌంటర్ వేశారు. కార్తి చేసిన ఈ కామెంట్‌కు ఆడిటోరియంలో అభిమానుల నుంచి భారీగా స్పందన వచ్చింది. క్లాప్స్, విజిల్స్‌తో ఈవెంట్ సందడిగా మారింది. 2019లో విడుదలైన 'ఖైదీ' సినిమా కార్తి కెరీర్‌లోనే కాకుండా తమిళ, తెలుగు ప్రేక్షకుల్లోనూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఎలాంటి హీరోయిన్, పాటలు, రొమాంటిక్ ట్రాక్ లేకుండా పూర్తిస్థాయి యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఇదే సినిమాతో దర్శకుడు లోకేష్ కనగరాజ్ తన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ (ాజఖ) కు బీజం వేశారని చెప్పొచ్చు. ఇందులో కార్తి పోషించిన 'ఢిల్లీ' పాత్రకు ప్రేక్షకుల నుంచి విపరీతమైన క్రేజ్ వచ్చింది. 'ఖైదీ' తర్వాత లోకేష్ వరుసగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ వెళ్లారు. విజయ్‌తో 'మాస్టర్', కమల్ హాసన్‌తో 'విక్రమ్', విజయ్‌తో 'లియో', రజనీకాంత్‌తో 'కూలీ' వంటి చిత్రాలను తెరకెక్కించారు. ఈ క్రమంలో 'ఖైదీ 2' వస్తుందని పలుమార్లు వార్తలు వచ్చినప్పటికీ.. ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్లలేదు. మధ్యలో లోకేష్ కనగరాజ్ నటుడిగానూ తన ప్రయాణాన్ని ప్రారంభించారు. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో వచ్చిన 'ఇజ' యాక్షన్ డ్రామాలో ఆయన కీలక పాత్రలో కనిపించారు. అలాగే రాఘవ లారెన్స్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'బెంజ్' చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు అల్లు అర్జున్‌తో ాూా23' సినిమాను కూడా ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో లోకేష్ చేతిలో ప్రస్తుతం దర్శకత్వంతో పాటు నటన, నిర్మాణానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు ఉన్నాయి.

# వైజయంతీ మూవీస్ పేరుతో ఫేక్ కాస్టింగ్ కాల్స్.. నిర్మాణ సంస్థ హెచ్చరిక

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ పేరుతో వస్తున్న ఫేక్ కాస్టింగ్ కాల్స్‌పై ప్రముఖ నిర్మాణ సంస్థ అప్రమత్తం చేసింది. తమ సంస్థ పేరుతో కొందరు వ్యక్తులు, ఏజెన్సీలు తప్పుడు ఆఫర్లు ఇస్తూ ఆడిషన్స్ నిర్వహిస్తున్నారని, వాటిని నమ్మవద్దని స్పష్టం చేసింది. తమ తరఫున ఆడిషన్స్ నిర్వహించడానికి లేదా కాస్టింగ్ ప్రక్రియ చేపట్టడానికి ఎలాంటి థర్డ్-పార్టీ ఏజెన్సీలను గానీ, వ్యక్తులను గానీ తాము ఎవరినీ అధికారికంగా నియమించలేదని స్పష్టం చేసింది. ఎవరైనా తమ ప్రతినిధులమని చెప్పి సంప్రదిస్తే వ్యక్తిగత సమాచారం, ఆడిషన్ వివరాలు ఇవ్వవద్దని, అలాగే ఎలాంటి నగదు చెల్లింపులు చేయవద్దని హెచ్చరించింది. తమ నిర్మాణ సంస్థ పేరును అనధికారికంగా వాడుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వైజయంతీ మూవీస్ హెచ్చరించింది. ఏదైనా సమాచారం కోసం కేవలం తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాలను మాత్రమే సంప్రదించాలని కోరింది.

# టాక్సిక్ ఇంగ్లీష్ వెర్షన్ రిలీజ్..




రాకింగ్ స్టార్ యష్ నటించిన టాక్సిక్ చిత్రం మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద జర్నీని కొనసాగిస్తున్నది. ఈ చిత్రం కన్నడ, హిందీ భాషల్లో భారీ వసూళ్లను సాధిస్తున్నది. అయితే గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను తొలుత కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో రిలీజ్ చేశారు. అయితే ఇంగ్లీష్ వెర్షన్‌ను రిలీజ్ చేయకుండా నిర్ణయం తీసుకొన్నారు. అయితే దాదాపు రెండో వారంలో ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌ను రిలీజ్ చేసేందుకు సిద్దమయ్యారు. భారతీయ సినిమా రంగంలో అగ్రతారలు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హ్యూమా ఖురేషి, రుక్మిణి వసంత్ నటించిన ఈ సినిమాను దక్షిణాదిలో అగ్ర సినీ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్ బ్యానర్‌పై వెంకట్ నారాయణ కే నిర్మించారు. ఈ సినిమాను ఆగస్టు 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేశారు. అయితే సాంకేతిక కారణాల వల్ల ఇంగ్లీష్ వెర్షన్ రిలీజ్‌ను వాయిదా వేశారు. టాక్సిక్ విషయానికి వస్తే.. ఈ సినిమాను ఒరిజినల్‌గా కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో షూట్ చేశారు. దానిని తమిళం, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లోకి డబ్ చేసి విడుదల చేశారు. అయితే ఇంగ్లీష్ భాషలో రూపొందించిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడంతో రిలీజ్ వాయిదా పడిందని చిత్ర యూనిట్ వెల్లడించింది. అయితే ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌ను సెప్టెంబర్ 4వ తేదీన రిలీజ్ చేస్తున్నట్టు అధికారికంగా ప్రకటించారు. పరిమితమైన లోకేషన్లు అంటే.. ముంబై, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కొచ్చి, తిరువనంతపురం, ఇతర ప్రాంతాల్లో రిలీజ్ చేస్తున్నారు. అయితే ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌కు రీ సెన్సార్ చేసినట్టు తెలిసింది. వాస్తవానికి ఈ సినిమా ఇండియన్ లాంగ్వేజ్ రన్ టైమ్ విషయానికి వస్తే.. ఈ చిత్రం నిడివి 3 గంటల 14 నిమిషాలు. అంటే.. 194 నిమిషాల రన్ టైమ్‌తో రిలీజ్ చేశారు. కానీ ఇంగ్లీష్ వెర్షన్ విషయానికి వస్తే.. భారీగా కోత పెట్టారు. ఇంగ్లీష్ వెర్షన్‌లో 17 నిమిషాల సన్నివేశాలను తొలగించారు. అంటే ఫైనల్ కట్ 2 గంటల 57 నిమిషాలు అంటే.. 177 నిమిషాల రన్ టైమ్‌తో విడుదల చేస్తున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది. ఇదిలా ఉండగా, భారతీయ భాషల్లో రిలీజైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 300 కోట్లకుపైగా వసూళ్లను సాధించింది. ఇండియాలో 280 కోట్లకుపైగా గ్రాస్, 235 కోట్ల రూపాయల నెట్ వసూళ్లను సాధించింది. ఓవర్సీస్‌లో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది అని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధించాలంటే.. ఇంకా భారీగా వందల కోట్లు రాబట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# సినిమా చాలా ఎంటర్టైనింగ్‌గా కనిపిస్తోంది

రోమాంచకంపై మహేశ్ బాబు వ్యాఖ్యలు

యువ హీరో సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ జంటగా నటించిన లెటెస్ట్ మూవీ 'రోమాంచకం'. వేణు గోపాల్ రెడ్డి రచన, దర్శకత్వం వహించిన ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పకుడిగా వ్యవహరించారు. ప్రణయ్ రెడ్డి వంగా నిర్మించిన ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే యూత్‌లో ఆసక్తి ఏర్పడింది. ఇప్పటికే ప్రీమియర్స్ తర్వాత సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వస్తుండగా.. సూపర్ స్టార్ మహేశ్ బాబు చేసిన ఓ పోస్టు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'రోమాంచకం' చూసిన అనంతరం మహేశ్ బాబు తన సోషల్ మీడియా ఖాతాలో స్పందించారు. సినిమా చాలా ఎంటర్టైనింగ్‌గా, ప్రామిసింగ్‌గా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా సహా మూవీ టీం మొత్తానికి మహేశ్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్‌లో టీమ్ పెట్టిన ప్రేమ, ప్యాషన్, హార్డ్ వర్క్ స్పష్టంగా కనిపిస్తున్నాయని మహేశ్ ప్రశంసించారు. ఇంత కష్టపడి రూపొందించిన సినిమాకు తగిన ఫలితం తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఒక యంగ్ టీమ్ చేసిన ప్రయత్నాన్ని సూపర్ స్టార్ ఈ స్థాయిలో ప్రశంసించడం సినిమాకు మంచి బూస్ట్‌గా మారింది. మహేశ్ బాబు చేసిన ఈ పోస్టుకు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా స్పందించారు. తమ సినిమాను ప్రశంసిస్తూ, చిత్రబృందాన్ని ప్రోత్సహించినందుకు మహేశ్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. దీంతో వీరిద్దరి మధ్య జరిగిన ఈ సోషల్ మీడియా సంభాషణ కూడా అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. సుమంత్ ప్రభాస్, అనంతిక జంటగా నటించిన ఈ సినిమా రొమాంటిక్, కామెడీ అంశాలతో తెరకెక్కింది. సుమంత్ ప్రభాస్‌కు 'మేమ్ ఫేమస్' తర్వాత ఇది మరో కీలక చిత్రం కాగా.. అనంతిక ఇప్పటికే తన నటనతో ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకుంది. వేణు గోపాల్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు వాసుకి వైభవ్ సంగీతం అందించారు. ఇక సినిమాలో ఉపేంద్ర లిమయే, వెంకటేశ్ కాకుమాను, నరేంద్ర రవి, మణి ఏగుర్ల, సాయి సోహన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాపై మొదటి నుంచీ ఆసక్తిని పెంచాయి. ఈ సిన్చింది. సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రశంసించిన 'రోమాంచకం' థియేటర్లలో ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో, సుమంత్ ప్రభాస్-అనంతిక జోడీ ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

# దీపికా పదుకొణెను వెనక్కి నెట్టి.. దేశంలోనే నంబర్ 1 హీరోయిన్‌గా రష్మిక మందన్న




భారతీయ చిత్ర పరిశ్రమలో పాన్-ఇండియా స్టార్‌గా దూసుకుపోతున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న మరో అరుదైన ఘనతను సాధించింది. ప్రముఖ జాతీయ మీడియా సంస్థ 'ఇండియా టుడే' తాజాగా నిర్వహించిన ప్రతిష్టాత్మక 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో రష్మిక దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నటిగా మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. గత నాలుగేళ్లుగా ఈ సర్వేలో అగ్రస్థానంలో కొనసాగుతూ వస్తున్న బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెను వెనక్కి నెట్టి రష్మిక ఈ నంబర్ 1 స్థానాన్ని సొంతం చేసుకోవడం విశేషం. కన్నడ చిత్రసీమతో నటిగా ప్రయాణం ప్రారంభించి, తెలుగు, హిందీ భాషల్లో వరుస బ్లాక్‌బస్టర్ హిట్లతో తన మార్కెట్‌ను విస్తరించిన రష్మిక ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా దూసుకుపోతుంది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'పుష్ప' చిత్రంలో శ్రీవల్లి పాత్రతో దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న ఆమె, ఆ తర్వాత రణబీర్ కపూర్ సరసన నటించిన 'యానిమల్' చిత్రంతో బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటారు. ఇటీవల వచ్చిన 'పుష్ప 2: ది రూల్' సంచలన విజయం, అలాగే 'ఛావా' వంటి భారీ ప్రాజెక్ట్‌లతో ఆమె పాన్-ఇండియా ఇమేజ్ మరింత బలపడింది. కేవలం కమర్షియల్ చిత్రాలే కాకుండా వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ, భాషా బేధాలు లేకుండా దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల మనసులను గెలుచుకోవడంతోనే ఈ అరుదైన మైలురాయి సాధ్యమైందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అఫిషీయల్.. 'వీర ధీర సూరన్' దర్శకుడితో కమల్ హాసన్ కొత్త మూవీ

కోలీవుడ్‌లో ఓ సరికొత్త క్రేజీ కాంబినేషన్ సెట్స్ పైకి రానుంది. 'చిత్తా', 'వీర ధీర సూరన్' వంటి విభిన్న చిత్రాలతో టాలెంటెడ్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న ఎస్.యు. అరుణ్ కుమార్ తాజాగా విశ్వనటుడు ఉలగనాయగన్ కమల్ హాసన్‌తో సినిమా చేయబోతున్నాడు. కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతోంది. సహజమైన భావోద్వేగాలు, సరికొత్త కథాంశాలతో ప్రేక్షకులను మెప్పించడంలో ప్రత్యేక శైలి కలిగిన ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వంలో కమల్ హాసన్ నటిస్తుండటంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన టెస్ట్ షూట్ స్టిల్స్ సోషల్ మీడియాలో లీకై నెట్టింట తెగ వైరల్ కాగా, తాజాగా మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందులో కమల్ హాసన్ మునుపెన్నడూ చూడని సరికొత్త మాస్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణ రొటీన్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, బలమైన కంటెంట్ మరియు రియలిస్టిక్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఈ ప్రాజెక్ట్ ఉండబోతున్నట్లు సమాచారం. చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటులు అలాగే సాంకేతిక నిపుణుల జాబితాను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది.



# చదువు మధ్యలో ఆపినందుకు ఇప్పటికీ బాధగా ఉంది: కరీనా కపూర్

బాలీవుడ్ ప్రముఖ నటి కరీనా కపూర్ తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేయలేకపోయాననే లోటు తనలో ఇప్పటికీ ఉండిపోయిందని అన్నారు. సినిమాలపై ఉన్న మక్కువతో చదువును మధ్యలోనే ఆపేయడం పట్ల ఆమె తాజాగా విచారం వ్యక్తం చేశారు. కేవలం 19 ఏళ్ల వయసులో, 2000 సంవత్సరంలో అభిషేక్ బచ్చన్ సరసన 'రెఫ్యూజీ' సినిమాతో నటిగా తెరంగేట్రం చేసిన ఆమె.. ఆ తర్వాత పూర్తిగా సినిమాలపైనే దృష్టి పెట్టడంతో పదకొండవ తరగతితోనే చదువుకు స్వస్తి చెప్పాల్సి వచ్చిందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన వ్యక్తిగత అనుభవం దృష్ట్యా, తన కుమారులు ముందుగా చదువును పూర్తిగా ముగించుకున్న తర్వాతే తమకు ఇష్టమైన రంగాల వైపు అడుగులు వేయాలని కోరుకుంటున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఇక భారతదేశంలో బాలికల విద్యను ప్రోత్సహించేందుకు యూనిసెఫ్ తనను సంప్రదించినప్పుడు, తన విద్యాభ్యాసం అసంపూర్తిగా మిగిలిపోయిందనే వెలితి కారణంగానే తాను ఆ ఉద్యమంతో మానసికంగా మరింతగా కనెక్ట్ అయ్యానని తెలిపారు. హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రనటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కరీనా, ప్రస్తుతం మేఘనా గుల్జార్ దర్శకత్వంలో పృథ్వీరాజ్ సుకుమారన్‌తో కలిసి నటిస్తున్న దైరా (ఋఋఎతీఋ) చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma